JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 285 04 గురువారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# తెలంగాణ రైతులపై కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది

## మంత్రి పొన్నం ప్రభాకర్.

జనసైన్యం సిటి

తెలంగాణ రైతులు దేశంలోనే అత్యధికంగా ధాన్యం ఉత్పత్తి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం రాష్ట్ర రైతుల పట్ల వివక్ష చూపుతూ ధాన్యం సేకరణ లక్ష్యాలను కుదించడం దురదృష్టకరమని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలనే సంకల్పంతో ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుంటే, కేంద్రం మాత్రం రైతులను నిరాశపరుస్తోందని తెలిపారు. 2025-26 రబీ (యాసంగి) సీజన్‌లో ఇప్పటివరకు 67.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.12,375 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని. 10 లక్షల మందికి పైగా రైతులు లబ్ది పొందారన్నారు.. అకాల వర్షాల వల్ల తడిసిన 10,215 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా రైతులు నష్టపోకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు.

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే చివరి గింజ వరకు కొనుగోలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కానీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదని పేర్కొన్నారు.

యాసంగిలో తెలంగాణలో 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే , కేంద్రం కేవలం 52 లక్షల టన్నులు.. అంటే 37 శాతానికి పరిమితం చేసిందని తెలిపారు. మరోవైపు పంజాబ్‌కు 86 శాతం, ఛత్తీస్‌గఢ్‌కు 67 శాతం, హర్యానాకు 65 శాతం, ఒడిశాకు 52 శాతం సేకరణ లక్ష్యాలు కేటాయించిన కేంద్రం, తెలంగాణకు మాత్రం కేవలం 37 శాతం మాత్రమే కేటాయించడం రాష్ట్రం పట్ల బీజేపీ చేస్తున్న వివక్షను ఎండగట్టారు.

గత ప్రభుత్వం పదేళ్లలో ధాన్యం కొనుగోళ్లకు రూ.1.35 లక్షల కోట్లు ఖర్చు చేయగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే రూ.84 వేల కోట్లను రైతుల కోసం ఖర్చు చేసి సగటున ఏడాదికి రూ.42 వేల కోట్లను రైతుల కోసం వెచ్చించడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు సంక్షేమ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటోందని కొనుగోళ్ల బాధ్యత మొత్తం రాష్ట్రాలపై భారం మోపుతోందన్నారు.మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2,400 చెల్లిస్తూ ఇప్పటికే రూ.1172 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని , జొన్నలను క్వింటాల్‌కు రూ.3699 చొప్పున కొనుగోలు చేసి రూ.350 కోట్లను రైతులకు చెల్లిస్తే ఇందులో కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు.

తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ధాన్యం సీలింగ్‌ను వెంటనే ఎత్తివేయాలని రాష్ట్రంలో పండిన ధాన్యంలో కనీసం 70 శాతం కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై కేంద్రం, రాష్ట్ర బీజేపీ నేతల నిర్లక్ష్యం

ఉత్తర తెలంగాణ రైతుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ అంశంపై ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని.,మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చల కోసం రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు లేఖలు రాసినా స్పందన లేదన్నారు. ఇటీవల మే 6 వ తేదీన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,మే 25 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్వయంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు లేఖలు రాసినా ఇప్పటివరకు స్పందించలేదని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.



మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, తెలంగాణ బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎందుకు ఒత్తిడి తేవడం లేదన్నారు. తెలంగాణ రైతులకు రావాల్సిన నీటి హక్కుల విషయంలో బీజేపీ మౌనం వీడాలని సూచించారు. ఉత్తర తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర బీజేపీ నాయకులను డిమాండ్ చేశారు.

# పొన్నం తెలంగాణ నీ అయ్యా జాగీరు కాదు.

### జనసేన కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి

జనసైన్యం సిటి




తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు "జనసేన పార్టీ సాధక్" లతో నవ నిర్మాణ సభకు వచ్చి దిశ నిర్దేశం జనసైనికులకు చేసేందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హైదరాబాద్ కు రావడాన్ని జీర్ణించుకోలేని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మతిభ్రమించి మాట్లాడుతూ తెలంగాణ నీ అయ్యా జాగీరు కాదని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అదే విధంగా పొన్నం ప్రభాకర్ తెలంగాణ కూడా నీ అయ్యా జాగీరు కాదని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంటు కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. కరీంనగర్ లో పోటీ చేసేందుకు ఎన్నికలకు భయపడి ఇతర జిల్లాకు పారిపోయి అక్కడ ఇతర పార్టీల నాయకులతో చాటుమాటు ఒప్పందాలు చేసుకొని దొంగదారిలో గెలిచిన నువ్వు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై మాట్లాడడం సిగ్గుచేటని బేతి మహేందర్ రెడ్డి మండిపడ్డారు. పొన్నం ప్రభాకర్ నోటి దూలతో కరీంనగర్ లో జీరో అయిన కూడా ఇంకా తగిన బుద్ధి రాలేదని, ఈ నోటి దూల వలన తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరానికి చేటుగా మారిందని, పొన్నం ప్రభాకర్ వ్యవహార శైలి ఇలాగే కొనసాగితే మాత్రం రాబోయే ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసిన డిపాజిట్ గల్లంతవ్వడం ఖాయమని, ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకోకపోతే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఉరికించి కొడతారని బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

# రైతుల ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



జనసైన్యం సిటి

గంగాధర మండలం నాగిరెడ్డి పూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే. రైతుల సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో 90 శాతం ధాన్యం కొనుగోలు చేసినట్లు, మరో మూడు నాలుగు రోజుల్లో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బుధవారం గంగాధర మండలం నాగిరెడ్డి పూర్ లో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పై ప్రతిపక్షాలు ఎన్నో ఆరోపణలు చేశాయని, ధాన్యం కొనుగోలు చేయడం లేదని, లారీలు రావడంలేదని బురదజల్లే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా, మొసలి కన్నీరు కార్చినా రైతులు వారిని నమ్మలేదని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ కొనుగోళ్లు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని సమస్యలను అధిగమించి జూన్ మొదటి వారంలోనే ధాన్యం కొనుగోలను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ధాన్యం సేకరణ పది రోజులు ఆలస్యమైనా రైతుల సహకారంతో సకాలంలో పూర్తి చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన మూడు నాలుగు రోజుల్లోనే ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాము,స్థానిక సర్పంచ్ గునుకొండ బాబు, ఆకుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రిసోనెన్స్ అకాడమికి ప్రచారంకు వస్తున్న జెడి లక్ష్మీనారాయణ అడ్డుకుంటాం.

### ఏఐఎఫ్‌బి బండారి శేఖర్



**జనసైన్యం సిటి**

అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జోళ్ల కార్యదర్శి బండారి శేఖర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ ..మాజీ ఐపీస్ శ్రీ J.D. లక్ష్మీనారాయణ కరీంనగర్ లో అనుమతిలేని reso-nance అకాడమికి IIT- JEE, NEET ఫౌండేషన్ పేరుతో ఎలైట్ హోటల్ ప్రచారనికి జూన్ -4 రోజున వస్తున్నారు, ఈ ప్రచారాన్ని ఫార్వర్డ్ బ్లాక్ ఆడుకుంటదని తెలిపారు. మాజీ ఐపీస్ J.D. లక్ష్మీనారాయణ అంటే మాకు గౌరవం ఉందని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో, వారికి కెరీర్ మార్గదర్శకత్వం మరియు ప్రేరణను అందించడానికి మీరు విచ్చేస్తే, మేము మిమ్మల్ని ఆహ్వానిస్తాము. కానీ అనుమతి లేని పాఠశాలలు, కళాశాలలు , అకాడమిలకు లేదా ఇతర విద్యా సంస్థలను ప్రచారం చేయడానికి మీరు వస్తే, మేము మిమ్మల్ని తీవ్రంగా వ్యతిరేకిస్తాము. విద్యార్థుల భవిష్యత్తు, వారి తల్లితండ్రుల అవసరాన్ని అవకాశావాదంగా తీసుకుంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. కచ్చితంగా మీ ప్రచారాన్ని అడ్డుకుంటామని ఎలైటి హోటల్ వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. కరీంనగర్ లో అకాడమీల పేరుతో కళాశాలలు నడుపుతూ అనుమతి లేకుండా నడుస్తున్న వాటి వద్ద ఆందోళనలు చేస్తామని తెలిపారు. అకాడమిలు నడుపుకుంటే అనుమతులు ఉండాలని వీరు కేవలం సాయంత్రం మాత్రమే అకాడమిలు నిర్వహించాలని నిబంధనలు చెప్తున్నాయని అన్నారు. నిబంధనల ప్రకారం అకాడమిలు నడుపుకోవాలని అన్నారు. లేదంటే ఆందోళనలు చేస్తామని తెలిపారు.

## సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'బడిబాట' కార్యక్రమం



**జనసైన్యం సిటి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోంది. అత్యంత అర్హత కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత స్టూడెంట్ కిట్లు, ఉచిత యూనిఫామ్‌లు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందజేస్తున్నాం. కావున తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో 'బడిబాట' ప్రతిజ్ఞ చేయించారు. ఈ బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదును పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌లో భాగంగా ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 100 కొత్త పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ గంట శ్రీనివాస్ , ప్రధానోపాధ్యాయులు రవీందర్ , ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణమాచారి , డివిజన్‌లోని ఆర్‌పీలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘం నాయకులు, పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు పైన ఉన్న ప్రజా అభిమానాన్ని తట్టుకోలేకనే కాంగ్రెస్ దుశ్చర్యలకు పూనుకుంటుంది!



**జనసైన్యం సిటి**

మాజీ మంత్రి హరీష్ రావు కి తెలంగాణ రాష్ట్ర ప్రజలలో పెరుగుతున్న ప్రజా అభిమానాన్ని ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని అభిమానంతో కట్టుకున్న ఫ్లెక్సీలను నిర్దాక్షిణ్యంగా తీసివేయడం కాంగ్రెస్ అహంకారానికి నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ సీనియర్ నాయకులు పిన్నింటి అబ్బిరెడ్డి లు మండిపడ్డారు.బుధవారం రోజు చిన్నకోడూరులో ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ పార్టీ పైన మాజీ మంత్రి హరీష్ రావుల పైన అనేక దుశ్చర్యలకు పాల్పడుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధకునిగా తాగు సాగు నీరు అందించిన ప్రదాతగా ఉద్యమ కెరటంగా ప్రజల గుండెల్లో ఉన్న ప్రేమాభిమానాన్ని కాంగ్రెస్ అహంకారంతో చెరిపేయలేరని అన్నారు.కాంగ్రెస్ దురాన్కారానికి రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పిన్నింటి అబ్బిరెడ్డి, పానుగంటి రమేష్, రాచకొండ బిక్షపతి, బంక పోచయ్య పెసరి భాస్కర్ తదితరులు ఉన్నారు.

## కరీంనగర్ జిల్లా సైకిల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సైక్లింగ్ ర్యాలీ

**జనసైన్యం సిటి**



సైక్లింగ్ ఆరోగ్యంపై చక్కటి ప్రభావం చూపుతుందని, సైక్లింగ్ చేయడం ద్వారా అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటామని మరియు రోజు వారి కార్యకలాపాలను చాలా ఉషారుగా చేయగలుగుతామని లికరీంనగర్ జిల్లా అటవి అధికారి ఎస్.సత్యనారాయణ , విజయ్ కుమార్ , ఏసీపీ రూరల్, కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి , అధ్యక్షులు డాక్టర్ కెప్టెన్ బి.మధుసూదన్ రెడ్డి మరియు ఇతర ప్రతినిధులతో కలిసి కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ నుండి ఎలగందుల ఖిల్లా వరకు ఏర్పాటు చేసినటువంటి సైక్లింగ్ ర్యాలీని జెండా ఊపి వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రదేశాలైన ఫ్రెన్స్, జర్మనిలో సైక్లింగ్ కు చాలా క్రేజ్ ఉందని మరియు ప్రాధాన్యత ఇస్తున్నారని తద్వారా వారు వనరులను భావి తరాలకు సంరక్షించడమే కాకుండా పర్యావరణాన్ని సైతం కాపాడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు.ప్రతి ఒక్కరూ సైక్లింగ్ చేయడాన్ని ఒక అలవాటుగా చేసుకోవాలని మరియు దేశ ఆర్థికాభివృద్ధికి చేయుతనివ్వాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని సైక్లింగ్ అలవాటు చేసుకుని ఆదర్శంగా నిలవాలని చెప్పారు. విజయ్ కుమార్, రూరల్ ఏసీపి మాట్లాడుతూ సైక్లింగ్ చేయడం వలన గుండె సంబంధిత వ్యాధుల నుండి ఉపశమనం కలుగుతుందని మరియు ఇంధనం కాపాడు కాపాడుకోగలుగుతామని తద్వారా దేశ జాతీయ ఆదాయం పై ప్రభావం చూపుతుందని చెప్పారు.



అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సైక్లింగ్ చేయడం వలన గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, బరువు సులభంగా తగ్గుతుందని వారు చెప్పారు. ఒత్తిడి తగ్గించి మానసిక ప్రశాంతత సైతం లభిస్తుందని తెలుపుతూ సైక్లింగ్ అనేది ఒక అద్భుతమైన ఏరోబిక్ వ్యాయామం అని గంటల్లో కేలరీలను కరిగిస్తుందని వారు చెప్పారు.

కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కెప్టెన్ బి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించడం జరిగినదని మరియు పోటీలను నిర్వహించి సైక్లింగ్ పట్ల క్రేజ్ పెంపొందించగలగాని చెప్పారు. ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చాలా చక్కటి స్పందన లభించింది అని మరియు పాల్గొన్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

చాలా ఉత్సాహంగా కొనసాగిన ఈ ర్యాలీలో నినాదాలు చేసి చైతన్య కల్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వి. జగదీశ్వర చారి, ఎం. అరవింద్ బాబు , మధు, తిరుపతి , ఏం.మహేందర్ , అఖిల్ , ఏజే పెడల్స్ ప్రతినిధి, తల్లిదండ్రులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వాసి డా. మంచికట్ల శ్రీకాంత్‌కు తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు



**జనసైన్యం సిటి**

ఉన్నత విద్య, పరిశోధన మరియు అకడమిక్ లీడర్‌షిప్ రంగాలలో విశిష్ట సేవలు అందించిన కరీంనగర్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త డా. మంచికట్ల శ్రీకాంత్ ప్రతిష్టాత్మక "తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు--2026" అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఆడిటోరియంలో నేషనల్ ఎక్సలెన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఇస్రో శాస్త్రవేత్త డా. టి.ఎస్. సురేష్ కుమార్, ఎం.ఎస్.ఎం.ఈ డిప్యూటీ డైరెక్టర్ ఆర్. గోపీనాథ్ రావు మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో శ్రీకాంత్ కు ఈ అవార్డును ప్రధానం చేశారు. డా.శ్రీకాంత్ హైదరాబాద్ లోని వి.ఎన్.అర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. డా. మంచికట్ల శ్రీకాంత్ విద్యా రంగంలో బోధన, పరిశోధన, విద్యార్థుల మార్గదర్శకత్వం, అకాడమిక్ ప్రణాళికలు, నాణ్యమైన విద్యాభివృద్ధి కార్యక్రమాలలో విశేష కృషి చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పరిశోధనా పత్రాలను ప్రచురించడంతో పాటు, విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడం, సాంకేతిక విద్యాభివృద్ధికి నిరంతరం శ్రమించడం ద్వారా ఆయన విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. సాంకేతిక విద్యాభివృద్ధి మరియు విద్యార్థుల మార్గదర్శకత్వంలో ఆయన చేసిన విశేష కృషికి గానూ ఈ అత్యున్నత పురస్కారం దక్కింది. కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యావేత్తకు ఈ రాష్ట్ర స్థాయి గౌరవం లభించడం పట్ల ఆయన తల్లిదండ్రులు మంచికట్ల జనార్ధన్ - భాగ్యలక్ష్మి , ఆయన భార్య ఉషారాణి , బంధుమిత్రులు, సహచర అధ్యాపకులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.


## నూతన కంటైనర్ ప్రారంభించిన కరీంనగర్ డైరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్ రావు

**జనసైన్యం సిటి**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల ధర్మారం గ్రామంలో కరీంనగర్ డైరి పాల ఉత్పత్తి దారుల సంస్థ (MPI) ధర్మారం నూతన కంటైనర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కరీంనగర్ డైరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్ రావు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారులకు రైతు బీమా మరియు పాల ఉత్పత్తిదారుల పిల్లలకు స్కాలర్షిప్ మరియు పశుగ్రాసం పెంచుకోవడానికి వారికి ప్రోత్సాహం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో ధర్మారం PACS చైర్మన్ కటంగురి శ్రీకాంత్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ పోలు దివ్య బిక్షపతి, బోర్డు డైరెక్టర్లు ఏ రమాదేవి ౹ా తిరుపతిరెడ్డి జమ్మికుంట మేనేజర్ ఎం అంజారెడ్డి అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి రాజేందర్ సూపర్వైజర్ మహేందర్ రాజేందర్ ధర్మారం డైరీ చైర్మన్ పోల్నేని మనోహర్ రావు, డైరెక్టర్లు పాల ఉత్పత్తిదారులు మరియు వేతన కార్యదర్శి పోలు నరేందర్ మరియు గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కన్నీటి ఊటలు



చిన్నవాడిగా ఉన్నప్పుడు..
త్వరగా ఎదిగితే బాగుండు..
అనిపిస్తుంది సహజంగా...
పెద్దవాడు అయిన తర్వాత...
చిన్నతనం మళ్ళీ వస్తే...
ఎంత బాగుండునో అనిపిస్తుంది
బాల్యంపై ఉన్న ప్రేమ కాదేమో కదా..
పెద్దవాడిగా బాధ్యతల బరువు..
మోయలేక అలా అనిపిస్తోందేమో కదా !
కొన్ని వార్తలు తెలియకపోతేనే..
నీకు నాకు మంచిది సుమా
కొన్ని సంగతులు తెలిస్తే...
కన్నీటి ఊటలు ఆగవు కదా మరి
ఇతరుల తప్పుల్ని ఎంచే వారు..
తమ తప్పుల్ని గుర్తించరు..
ఎవరి వీపు వారికి కనిపించదు
అతి మంచితనాన్ని కూడా..
బలహీనతగా భావించే రోజులివి !
నవ్విన ప్రతి ఒక్కరూ..
సంతోషంగా ఉన్నట్లు కాదు
బాధల్ని మదిలో దాచుకొని..
నవ్వుల్ని పంచుతారు ఉత్తములు
మంచి మనస్తత్వం ఉన్నవారు..
ఎవ్వరినీ బాధపెట్టరు మిత్రమా !
పుస్తకం చదివితే మానవత్వం అబ్బదు
ఇతరుల బాధల్ని పంచుకున్నపుడే..
మానవీయత బయట పడుతుంది !

మధుపాళీ

# 49 వ డివిజన్ లో చీరల పంపిణి



**జనసైన్యం సిటి**

49 డివిజన్ కార్పోరేటర్ ఎర్నం లక్ష్మీ ప్రకాష్ చేతుల మీదుగా డివిజన్లోని అక్క చెల్లెలకు డివిజన్ ప్రజలకు చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు 3-06-2026 నుండి ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 49వ డివిజన్లో ఓటు హక్కు కలిగి ఉండి వారికీ సంబంధించిన ఆధార్ కార్డు రేషన్ కార్డు ఉండి దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదవారికి ప్రతి ఒక్కరికి మాత్రమే చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం డివిజన్లోని మన సనాతన ధర్మం సేవా సమితి కార్యాలయం, 49 డివిజన్ కార్యాలయం లో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ తో పాటు ఆర్ పి గాయత్రి, వార్డ్ ఆఫీసర్ మెండే శిరీష, డివిజన్ ప్రజలు విజయలక్ష్మి శారద మమత కవిత సులోచన సౌజన్య స్వరూప లావణ్య తో పాటు బిజెపి కార్యకర్తలు లంబు సుధాకర్ రెడ్డి గాదగోని రమేష్ భూమ్ రావు నల్మచు సంతోష్ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డేవిడ్ రెడ్డి సినిమా టైటిల్ తొలగించాలి

## హైందవ రెడ్డి సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి



**జనసైన్యం సిటి**

" డేవిడ్ రెడ్డి" తో పెట్టిన సినిమా టైటిల్ ను తొలగించాలని హైందవ రెడ్డి సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు .రెడ్డి సమాజాన్ని కించపరచే, మతపరమైన ప్రచారం చేసే విధంగా రూపొందుతున్న "డేవిడ్ రెడ్డి" అనే సినిమా టైటిల్ను తక్షణం తొలగించకపోతే హైందవ రెడ్డి సేన ఆధ్వర్యంలో ఈ సినిమాని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సినిమా టైటిల్ ద్వారా రెడ్డి సమాజం క్రైస్తవ మతంలోకి మారిందని, స్వాతంత్ర్య పూర్వకాలంలో రెడ్ల నుంచి మతం మారిన వారు స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించి, ఒక కల్పిత పాత్రను సృష్టించి క్రైస్తవ మత వ్యాప్తిని ప్రోత్సహించడానికి ఈ చిత్రాన్ని ఓ అస్త్రంగా ,ఒక పనిముట్టుగా ఉపయోగించాలని ఉద్దేశంతో ఉన్నట్టు స్పష్టమవుతుందన్నారు. . ఇలాంటి ప్రయత్నాల వల్ల రెడ్డి సమాజం యొక్క గౌరవాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని బలంగా గాయపడే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయం హైందవ రెడ్డి సేన రెడ్డి సమాజం యొక్క ఆత్మగౌరవాన్ని, హిందూ సంస్కృతిని ఎలాంటి బాహ్య శక్తుల నుంచైనా కాపాడటానికి కట్టుబడి ఉందన్నారు.. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి, సినిమా టైటిల్ను తోలగించి, రెడ్డి సమాజం భావనలను గౌరవించాలని హైందవ రెడ్డి సేన డిమాండ్ చేస్తుందన్నారు.

# యుద్ధాలు, సంక్షోభాల్లో అమాయక పిల్లలు బలవుతున్నారా !

డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి

(04 జూన్ "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" సందర్భంగా)





యుద్ధాలు, సంక్షోభాల విష వలయంలో ప్రపంచ మానవాళి చిక్కుకొని సతమతం అవుతున్నది. యుద్ధాలతో అందమైన సహజ ప్రకృతి క్షణాల్లో శ్మశాన వాటికలుగా మారుతున్నాయి. యుద్ధాలు, సంక్షోభాలతో ప్రపంచ మానవాళి గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం, ఆస్తి నష్టాలు, ఆర్థికంగా చితికి పోవడం, పర్యావరణ కాలుష్య కోరల్లో చిక్కుకొని పోవడం, అమాయక పిల్లలు సహితం ప్రాణాలు కోల్పోవడం లేదా గాయపడడం, పాఠశాలలు మూత పడడం, ఆరోగ్య సంరక్షణకు విఘాతం కలగం జరుగుతోంది. 2023లో ప్రపంచ నలుమూలల జరిగిన లాండ్మైన్స్, విస్ఫోట ఆయుధాలు పేలడంతో 11,649 మంది పిల్లలు మాత్రమే చనిపోవడం లేదా అంగవైకల్యాన్ని పొందడం జరిగింది. కాంగో, సొమాలియా, నైజీరియా లాంటి దేశాల్లో 8,655 మంది పిల్లలు సంక్షోభ వ్యవస్థలో వినియోగించబడడం, 4,356 మంది పిల్లలు బలవంతంగా అపహరించబడడం జరిగింది. అఫ్ఘానిస్థాన్, మియన్మార్, సూడాన్ లాంటి దేశాల సంక్షోభాల్లో 1,470 మంది పిల్లలు లౌంగిక వేధింపులకు గురి కావడం, 5,205 మంది మానవీయ సేవలకు దూరం కావడం జరిగింది. 2021 - 23 మధ్య వివిధ సంక్షోభాల్లో 1,650 పాఠశాలలు/ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడం జరిగి పిల్లలు చదువులకు దూరం కావడంతో పాటు అనారోగ్యాలను మోయడం జరిగింది. 28 ఫిబ్రవరి 2026 రోజు ప్రారంభమైన అమెరికా/ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో ఇప్పటివరకు 200లకు పైగా పిల్లలు ప్రాణాలు కోల్పోగా, వేల మంది చిన్నారులు గాయపడడం జరిగింది.

**దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం**

1982లో లెబనాన్ - పాలస్తీనా యుద్ధంలో అమఆయక పిల్లలు ఆహుతి కావడాన్ని తీవ్రంగా భావించిన ఐరాస ప్రతి ఏట 04 జూన్న "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" లేదా "ఇంటర్నేషనల్ జే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్" పాటించాలని సభ్య దేశాలకు సూచించడం జరిగింది. యుద్ధాలు, సంక్షోభాలు జరిగినపుడు అమాయక పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ దురలవాట్ల గుప్పిట్లో చిక్కుతున్నారు. తాజా వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల పిల్లలు సంక్యోభ ప్రదేశాల్లో దుర్భర జీవితం గడపడం లేదా ప్రాణాలు కోల్పోయే అంచున నిలబడడం జరుగుతున్నది. దాదాపు 50 మిలియన్ల పిల్లలు ఇండ్లను కోల్పోయి శిబిరాల్లో గడుపుతుండడం, 200 మిలియన్ల పిల్లలు లౌంగిక హింకకు లోనవుతున్నారు. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, అర్జెంటీనా, రష్యా, నైజీరియా, ఇండోనేషియా లాంటి దేశాల్లో పిల్లల భవిష్యత్తు అగమ్యగోచర దుస్థితికి చేరింది. దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం సందర్భంగా శారీరక, మానసిక, భావోద్వేగ వేధింపుల బాదిత పిల్లల బాధను అర్థం చేసుకోవడం మనందరి కర్తవ్యం అని తెలుసుకోవాలి.

**యుద్ధ మంటల్లో అమాయక పిల్లల భవిష్యత్తు బుగ్గల పాలు:**

నేడు ఉక్రెయిన్ - రష్యా, ఇజ్రాయిల్ - పాలస్తీనా మధ్య భీకర పోరు జరుగుతోంది. 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్పై రష్యా దాడి ఏళ్ల తరబడి కొనసాగుతూ నేటికీ భీకరం స్థాయిలో కొనసాగుతున్నది. ఈ యుద్ధంలో రష్యాలో 2,23,000 మంది గాయపడడంతో పాటు అందులో 43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ పక్షాన 1,31,000 గాయపడడంతో పాటు అందులో 17,500 మంది మరణించడం జరిగింది. ఈ యుద్ధంలో 2,520 మంది పిల్లలు గాయపడడంతో పాటు అందులో 669 మంది అమాయక పిల్లలు మరణించారు. దీనికి తోడుగా ఉక్రెయిన్లో 1,600 పాఠశాలలు, 786 వైద్య కేంద్రాలు ధ్వంసం అయ్యాయి. దాదాపు 44 శాతం మంది పిల్లలు చదువులకు దూరంగా, ఆకలి చావుల మధ్య తాత్కాలిక శరణార్థి శిబిరాల్లో కాలం గడుపుతున్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపు 50,000 మంది పిల్లలు గాయపడడం లేదా మరణించడం జరిగింది. నేడు ఉక్రెయిన్, పాలస్తీనాల్లో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు చావు నోట్లో తలపెట్టి కాలం గడపడం చూస్తున్నాం. యుద్ధాల్లో మానవీయత మంట గలుస్తోంది.

యుద్ధ ప్రదేశాలు, సంక్షోభ ప్రాంతాల్లో మానవ హక్కులు మంటగలవడంతో పాటు పిల్లల నిండు నూరేళ్ల జీవితాలు చిన్నతనంలోనే చితికి పోతున్నాయి. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడంతో పిల్లల చదువులకు విఘాతం కలగడం, ఆరోగ్య కేంద్రాలు కొరవడడంతో రోగాల పాలు కావడం జరుగుతోంది. ఈ ప్రదేశాల పిల్లలను కాపాడడం, విద్య అవకాశాలు కొనసాగించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం, అంగవైకల్యం పొందడాన్ని నిరోధించడం, లౌంగిక హింసకు దూరంగా తగు చర్యలు తీసుకోవడం, అపహరించడాన్ని నిరోధించడం లాంటి చర్యలను తీసుకోవాలి, లేత పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలి.

# కోట్లాది రూపాయలతో నిర్మించిన కరీంనగర్ ఐటీ టవర్లో ఉద్యోగాలు ఎక్కడ..?




**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లాలోని ఐటీ టవర్ను స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించే కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఐటీ టవర్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ, కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కరీంనగర్ ఐటీ టవర్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వాలు హామీలు ఇచ్చాయని, కానీ నేటికీ ఆ హామీలు అమలు కాలేదని విమర్శించారు.కరీంనగర్ జిల్లాతో పాటు ఉమ్మడి జిల్లాలకు చెందిన వేలాది మంది యువత ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసినప్పటికీ ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన ఐటీ టవర్ నేడు ఆశించిన స్థాయిలో కంపెనీలు లేక నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఐటీ టవర్లో కార్యకలాపాలు నిర్వహించిన పలు సంస్థలు వెళ్లిపోవడం, ఖాళీగా ఉన్న కార్యాలయ స్థలాల్లో కొత్త కంపెనీలను తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమవడం వల్ల స్థానిక యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోయిందన్నారు.

యువత హైదరాబాద్, బెంగళూరు, పుణే, చెన్నై వంటి నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్కే పరిమితమైన ఐటీ అభివృద్ధి విధానాన్ని మార్చి జిల్లా కేంద్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కరీంనగర్ ఐటీ టవర్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీలను తీసుకురావడంతో పాటు స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.యువత ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా అవకాశాలు లేక నిరాశకు గురవుతున్నారని, నిరుద్యోగం కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కరీంనగర్ ఐటీ టవర్లో వెంటనే కొత్త కంపెనీలను ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న కార్యాలయ స్థలాలను వినియోగంలోకి తీసుకురావాలని, స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలని, ఐటీ మరియు ఇతర రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.జిల్లాలో నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక ఉపాధి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వం ఐటీ మంత్రి శ్రీధర్ బాబు గారు వెంటనే స్పందించి కరీంనగర్ ఐటీ టవర్ను ఉద్యోగాల కేంద్రంగా మార్చి స్థానిక యువతకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

లేనిపక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్ జిల్లానాయకులు అజేయ్, సాయి, నరేందర్, రాహుల్, దినేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



THE PRIDE OF TELANGANA & MAHARASHTRA
THE PREMIER FOR IIT COACHING
ALPHORES IIT ACADEMY
ఒకప్పుడు IIT ల్లో తెలుగు విద్యార్థుల ఉనికి గర్వకారణం...
నేడు అన్ని IITల నుండి దేశ నిర్మాణంలో అల్ఫోర్స్ విద్యార్థులు
తెలంగాణకు గర్వకారణం
The Academician of Genaration
Dr. V. NARENDER REDDY
Chairman
AIR 75
IIT- JEE (MAIN) -991 RANK
K. PRAGNAN DEEPAK
AIR 400
TG EAPCET- 74 RANK (ENGG.)
IIT- JEE (MAIN) - 116 RANK with 99.94 Percentile
CH. LAKSHMI HASINI
AIR 497
TG EAPCET- 96 RANK (ENGG.)
IIT- JEE (MAIN) -239 RANK
N. RATHANA PRAKASH
V. SHREYASH REDDY
176 Marks
IIT-JEE(ADVANCED)
The Highest in ALPHORES.
785 B. LIKITH SAI
800 M. VASHISTA
954 B. SPANDANA
1294 K. DHANUSH
1400 M. JOHAN
1488 P. AKSHAYA REDDY
1618 CH. ABHIRAM RAO
1678 A. SATYA VARDHAN
2133 P. DHARANI
2168 T. VENKATA NIHITH
2216 H. AKSHARA
2292 B. KRISHNA
2301 B. DHAWAL JEFFRE
2448 G. HARSHITH REDDY
2692 V. SHREYASH REDDY
2806 G. CHAITRA REDDY
3006 S. PREETHI
3881 K. ABISHY RAI
4006 G. RAMCHARAN
4034 B. SRIAAHAN
4226 G. ASHISH REDDY
4435 T. NAGA SHAYAN
4473 G. MYTHRI
5008 A. NAGA SINDHU
5379 D. DIVYA CHARAN
5946 I. AKSHARA
6057 K. AISHWARYA
6136 V. SAI HARSHITH
6182 J. SADVIKA
6193 B. BHARDWAJ
6251 A. RISHIPHANEENDRA
6330 C. RUTHWIK
6814 A. SAI SHASHREEKH
6863 V. SUHANI
7673 A. MANVITH KRISHNA
7902 E. UDAY KIRAN
7959 U. SAI ABHINAY CHOWDHARI
8144 M. SAI CHARAN
8184 A.SATHWIKA
8328 G. LASYA REDDY
8515 B. ROHITH
8725 G. AKSHARA
8776 ABUL QAIR AYAAN
8879 V. VEDASHREE REDDY
9086 MALI DUDARAM
9304 K. AKSHAYA
10496 T. SHIVAMSH
& Many More...
Maintains consistent victories with the Best Ranks in JEE (Main) B.Arch. Results-2026
174 S. SRIHITHA
189
227
287
319
Qualified for UGEE INTERVIEW for IIIT-Hyderabad
V. SHREYASH REDDY
G. ASHISH REDDY
G. CHAITRA REDDY
BITSAT 2026 BEST SCORERS
V. SHREYASH REDDY 327
B. LIKITH SAI 282
G. ASHISH REDDY 259
T. VENKATA NIHITH 247
P. AKSHAYA REDDY 243
G. CHAITRA REDDY 235
G. JASRITHA SAI 224
S AADHYA 217
C. VISHWAKSEN 215
D. THANUSRI 213
LONG TERM IIT -JEE 2027 ADMISSIONS ARE OPEN & CLASSES BEGIN FROM 19th June, 2026
Congratulations ! Excellent Scorers || Thanks to the PARENTS & TEAM ALPHORES
KARIMNAGAR 91335 88857 | JAGTIAL 92470 66444 | WARANGAL 9160427444 | HANAMKONDA 91333 12830
MANCHERIAL 91602 64443 | NIRMAL 91602 94446 | ARMOOR 91604 63444 | NIZAMABAD 91604 15444
HYDERABAD
SUCHITRA ALWAL 91608 61444 | GHATKESAR 91601 28444
KARMANGHAT 92468 34441 | NEW NALLAKUNTA 91608 67444

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన

**ఫోన్ నెంబర్**

**9246966660**






## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు

మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం






కనకలక్ష్మి లింగమూర్తి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

### కరీంనగర్ జనసేన నేత కాసరాజు

జనసైన్యం సిటి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి మంత్రి పొన్నం ప్రభాకర్ కి లేదు .జాతీయ పార్టీ గుర్తిపు పొందిన జనసేన పార్టీ ఎక్కడైనా పోటీ చేయొచ్చు ఎక్కడైనా మీట్టింగ్స్ పెట్టొచ్చు అన్నే విషయం పొన్నం కి తెలియకపోవడం విడురం అని అన్నారు. మీరు కరీంనగర్ వాస్తవ్యులు మరి హుస్నాబాద్ లో ఎందుకు పోటీ చేశాను అని ప్రశ్నించారు ఇంకో సారి విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.



# పోరాటాల గడ్డ తెలంగాణపై పవన్ కళ్యాణ్ అవాకులు చవాకులు.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కొంతమంది రాజకీయ నాయకులు ఆ ఉద్యమ నేపథ్యాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించకుండా, దానిని తక్కువ చేసి మాట్లాడటం ఇప్పటికీ కొనసాగుతుండటం ఆశ్చర్యకరం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ వంటి నాయకుడు తెలంగాణ అంశంపై మాట్లాడిన ప్రతిసారి వివాదాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. తెలంగాణ ఉద్యమం అనేది ఒక్కరోజులో పుట్టిన భావోద్వేగం కాదు. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు తర్వాత దశాబ్దాల పాటు తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న నీళ్ళు, నిధులు, నియామకాల అన్యాయాలపై, భాషా, సంస్కృతులపై దాడులతో పేరుకుపోయిన ఆవేదనకు అది రూపం. 1969లోనే 365 మంది విద్యార్థులపై కాసు బ్రహ్మనంద రెడ్డి,జలగం వెంగళరావు ఎన్కౌంటర్లకు బలైనారు, యువత వీధుల్లోకి వచ్చి ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడారు. ఆ ఉద్యమ చరిత్రను విస్మరించి తెలంగాణ ఏర్పాటును ఒక రాజకీయ ప్రమాదంలా చిత్రీకరించడం బాధ్యతారాహిత్యం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ఒక్క పార్టీ గానీ, ఒక్క నాయకుడు గానీ కారణం కాదు. ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కళాకారులు, మేధావులు అందరూ కలిసి ఐక్యంగా చేసిన దీర్ఘకాల సకల జనుల సమ్మె పోరాటమే దానికి పునాది. కేసీఆర్ నాయకత్వం ఆ ఉద్యమానికి రాజకీయ దిశనిచ్చింది. మరోవైపు చిన్న రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి అనుకూలమని మావోయిస్టుల, ఆతర్వాత బీజేపీ వారు కూడా ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు హామీ ఇచ్చింది. తెలుగు దేశం పార్టీ కూడా చివరకు అనుమతి తెలిపింది. అంతేకాదు దేశంలో ఉన్న అనేక రాజకీయ పార్టీల నాయకులు వరుసగా తమ సమ్మతి తెలియచేస్తూ లేఖలు ఇచ్చాయి...ఈ సమ్మతుల మధ్య, కేసీఆర్ ఆమరణ దీక్ష మలిదశ తెలంగాణ ఉద్యమం పీక్ స్థాయికి చేరుకుంది. చివరకు తెలంగాణ రాష్ట్రం ప్రజలు చిరకాల వాంఛ గా ఏర్పడింది. అంటే ఇది ఎవరో ఒకరు వ్యక్తిగత దానం కాదు; ప్రజలందరి ఆకాంక్షకు రాజకీయ అంగీకారం లభించిన ఫలితం.

అలాంటి చారిత్రక ప్రక్రియ నేపథ్యాన్ని అర్థం చేసుకోకుండా "తెలంగాణ వస్తే నేను 13 రోజులు అన్నం తినలేదు", "గద్దర్‌కు కారు కొని చ్చాను" వంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ పరిపక్వత కాదు. ఉద్యమాలను వ్యక్తిగత భావోద్వేగాల స్థాయికి దించడం ద్వారా లక్షలాది ప్రజల త్యాగాలను చిన్నబుచ్చినట్టవుతుంది. తెలంగాణ ప్రజలు పోరాడింది ఎవరి మీదో ద్వేషంతో కాదు; తమ ఆత్మగౌరవం, స్వపరిపాలన కోసం. ఈ విషయాన్ని ఇప్పటికీ అర్థం చేసుకోలేకపోతే అది నాయకత్వ లోపమే.

పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణాన్ని పరిశీలిస్తే స్పష్టమైన సిద్ధాంతం కనిపించదన్న విమర్శలు తరచూ వినిపిస్తాయి. ఒకరోజు చేగువేరా తనకు ఆదర్శమంటారు. మరొకరోజు సనాతన ధర్మ పరిరక్షకుడినని చెబుతారు. కొన్ని సందర్భాల్లో కమ్యూనిస్టులను పొగుడుతారు; మరోవైపు బీజేపీ, ఆరెస్సెస్ కంటే ఎక్కువగా హిందుత్వ రాజకీయ భాష మాట్లాడతారు.కొత్తగా మతం పుచ్చుకున్న వారి వలే వీరావేశంతో గుడి మెట్లు కడుగుతాడు.ఆయన వ్యక్తిత్వంలో ఈ విరుద్ధ ధోరణులు, ఆయన మాటల్లో స్థిరత్వం లేదనే అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి. ప్రజలు నాయకుడిలో స్పష్టత, నిబద్ధత, నిరంతరత కోరుకుంటారు. కానీ ప్రతి వేదికపై వేర్వేరు పాత్రలు పోషించడం , తాను బ్యాలెన్స్ తప్పి ఊగిపోతూ సినిమాలో డైలాగ్స్ తో నటించటం సాధ్యమేమో గానీ, రాజకీయాల్లో అదో ఎక్కువకాలం పనిచేయదు. సినీ రంగంలో పవన్ కళ్యాణ్‌కు వచ్చిన గుర్తింపును ఎవరూ తిరస్కరించలేరు. కానీ రాజకీయ



నాయకత్వం సినిమా ఇమేజ్‌తో మాత్రమే నిలబడదు. ప్రజా సమస్యలపై అధ్యయనం, పరిపాలనా అవగాహన, పార్టీ నిర్మాణం, కేడర్ బలం అవసరం. జనసేన పార్టీ ఏర్పడి సంవత్సరాలు గడిచినా గ్రామస్థాయిలో ఇప్పటికీ పార్టీ నిర్మాణం బలపడలేదనే విమర్శ అనేక సందర్భాల్లో వ్యక్తం అయ్యింది.సినిమా అభిమానుల అరుపులు ,కేకలు,ఈలలు తప్ప ఎన్నికల్లో స్వతంత్రంగా నిలబడి బలమైన రాజకీయ శక్తిగా నిలబడలేకపోయింది. స్వయంగా పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో రెండు చోట్ల పోటీ చేసి దారుణంగా ఓడిపోయిన సందర్భాలు ఆయన మర్చిపోయినా... డిపాజిట్లు దక్కకుండా ఓడించిన ఆ ప్రజలు మరచిపోలేదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఉపముఖ్యమంత్రి గా అధికారంలో భాగస్వామ్యం కూడా స్వశక్తితో వచ్చింది కాదని, చంద్రబాబు-బీజేపీ రాజకీయ సమీకరణాల భిక్ష ఫలితమనే అభిప్రాయం విస్తృతంగా ఉంది.

చంద్రబాబు నాయుడు, మోదీ, బీజేపీపై గతంలో పవన్ కళ్యాణ్ చేసిన విమర్శలు, ఇప్పుడు వారితో ఉన్న రాజకీయ అనుబంధం చూసినప్పుడు పవన్ కళ్యాణ్ అవకాశవాద రాజకీయాలపై ప్రశ్నలు రావడం సహజం. ఇదే విధంగా చంద్రబాబు కూడా గతంలో మోదీని తీవ్రంగా విమర్శించారు. మోదీ కూడా చంద్రబాబుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు పరస్పర ప్రయోజనాల కోసం కలిసి ఐక్యంగా ఉన్నట్లు నటిస్తూ నడుస్తున్నారు. ఇది రాజకీయాల్లో సహజం. వీరి ఎన్నికల పొత్తులలో పార్టీల సిద్ధాంతాల ఏకీభావ బంధం కంటే పరస్పర రాజకీయ అవసరాల కలయిక అనే భావన ప్రజల్లో బలంగా ఉంది. ఈ నేపథ్యంలో ఇతరులపై నైతిక ఉపన్యాసాలు ఇవ్వడం పవన్ కళ్యాణ్ విశ్వసనీయతను, తగ్గిస్తుంది. లౌక్యం, ఇంగితం తెలియని పిల్ల కాకి గోలగా... ప్రజలు లెక్క కడతారు. ఇప్పటి వరకు తెలంగాణ ఏర్పడిన తర్వాత హైదరాబాద్ లోనూ తెలంగాణలో ఇతర చోట్ల నివసిస్తున్న ఆంధ్ర, రాయలసీమ ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదన్నది వాస్తవం. హైదరాబాద్‌లో వ్యాపారాలు, పరిశ్రమలు, సినిమా రంగం, ఉద్యోగాలు అన్నీ సాధారణంగానే కొనసాగుతున్నాయి. రెండు ప్రాంతాల ప్రజలు కలిమెలసే శాంతియుతంగా జీవిస్తున్నారు. ఇలాంటి చక్కని వాతావరణం ఉన్న సమయంలో తెలంగాణపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ప్రాంతీయ ద్వేషాలను పెంచే ప్రమాదం ఉంది. తన వ్యక్తిగత "ఇగో" రాజకీయ లాభం కోసం ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమ అంటూ ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టడం చివరికి సాధారణ ప్రజలకే నష్టం చేస్తుంది.

తెలంగాణ నేల పోరాటాల చరిత్ర కలిగిన గడ్డ. ఇక్కడి ప్రజలు మాటల కంటే ఉద్యమాలను నమ్ముతారు. కేవలం సినిమా డైలాగులు, భావోద్వేగ ప్రసంగాలతో ఆ ప్రజలను ప్రభావితం చేయడం అంత సులభం కాదు. రాజకీయ నాయకుడు తన మాటలకు బాధ్యత వహించాలి. ముఖ్యంగా మరో రాష్ట్ర గౌరవం, చరిత్ర, ఉద్యమాల విషయంలో మరింత జాగ్రత్త అవసరం. విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే. కానీ చారిత్రక వాస్తవాలను వక్రీకరించడం, ఉద్యమాల త్యాగాలను తక్కువ చేయడం మాత్రం సమంజసం కాదు.

ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ముందున్న అసలు సవాలు తెలంగాణపై వ్యాఖ్యలు చేయడం కాదు; ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తాను జనసేన పార్టీ స్థాపించిన నాడు, తాను అక్కడ ఎన్నికల్లో పోటీచేసిన నాడు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకసారి గుర్తుకు తెచ్చుకొని, అవి ఎంతవరకు అమలు చేయగలిగారో అక్కడ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న నిరుద్యోగం, రైతు సమస్యలు, ధరల పెరుగుదల, విద్య, ఆరోగ్యం , విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ మొదలైన రంగాల్లో తన ఉపముఖ్యమంత్రి పదవి హోదా లో ఏమి సాధించి ప్రజలకు మేలు చేశాడో వివరించాలి. ఉప ముఖ్యమంత్రి పదవి ఒక గౌరవం మాత్రమే. అది ప్రజలకు ఉపయోగపడినప్పుడే దానికి విలువ ఉంటుంది. రాజకీయాల్లో స్థిరమైన వ్యక్తిత్వం, స్పష్టమైన సిద్ధాంతం, ప్రజల పట్ల బాధ్యత ఇవే, నాయకుడిని నిలబెడతాయి. లేకపోతే సినిమాలో హీరో డైలాగులు... బూటకపు మాటలు ఎంత పెద్దవైనా కాలంతో కలిసి మాయమైపోతాయి. పైగా పవన్ కళ్యాణ్ (జనసేన పార్టీ) తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేస్తా అంటున్నారు. తాను స్వయంగా ఎన్నికల ప్రచారం చేస్తా అంటున్నారు. ఎవరికీ అభ్యంతరం లేదు.అది ఆయన ప్రజాస్వామిక హక్కు. కానీ డిపాజిట్ అయినా దక్కించుకోవాలీ అంటే ప్రజాభిమానం కావాలి.అందుకు పవన్ కళ్యాణ్ ఈ "రేలకాయి మాటలు" మానుకోవటం మంచిది. ఆయన మాటలు,చేష్టలతో ఇప్పటికే ఆయన వ్యక్తిగత జీవితంలో తెచ్చుకున్న చిందరవందర జీవితంలో వలే ... అందివచ్చిన ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా గందరగోళంలో పడేయటం ఆయన అభిమానులకు కూడా ఇష్టం ఉండదు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటానికి పాలాభిషేకం



**జనసైన్యం సిటి**
శాతవాహన యూనివర్శిటీ విద్యార్థులు మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు ,గత వారం రోజులలో తెలంగాణ విభజన మరియు అస్థిత్వం మీద జరుగుతున్న దాడిని కేవలం ఒక్కరు ఇద్దరు అధికార పార్టీ వారు మాట్లాడటం బాధాకరం అందులో మన ఉద్యమమా పులి బిడ్డ పొన్నం ప్రభాకర్ మొదటి నుండి ఘాటుగా బదులు ఇస్తుండటం గర్వకారణం ,ఈ దాడిలో బాగుగా మొన్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు , హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ గారు మాట్లాడిన తీరును తెలంగాణ పుట్టుకను అవమానపర్చడం మరియు తెలంగాణ మీ అయ్యా జాగీరా అనడాన్ని కండిస్తు ,అవును మా అయ్య జగిరే తెలంగాణ అంటూ విద్యార్థులు, మరి తెలంగాణ ప్రజలు మాట్లాడడం , అందులో మన కరీంనగర్ ఉద్యమం పులి బిడ్డ పొన్నం ప్రభాకర్ గారు ఎస్ తెలంగాణ మా అయ్యా జగిరే , తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల అయ్యా జగిరే అనడాన్ని స్వాగతిస్తూ ,ఒక్క తెలంగాణా పులి బిడ్డల మాట్లాడటాన్ని స్వాగతిస్తూ , పొన్నం ప్రభాకర్ గారిని అభినందిస్తూ తెలంగాణ నీ ఎవరైనా కించపరుస్తే తగదు అని చెప్తూ ఈరోజు యూనివర్సిటీ ప్రాంగణంలో పొన్నం ప్రభాకర్ గారికి పాలాభిషేకం చేయడం జరిగింది ...ఈరోజు శాతవాహన యూనివర్శిటీ విద్యార్థులు మంత్రి పొన్నం ప్రభాకర్ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు ,గత వారం రోజులలో తెలంగాణ విభజన మరియు అస్థిత్వం మీద జరుగుతున్న దాడిని కేవలం ఒక్కరు ఇద్దరు అధికార పార్టీ వారు మాట్లాడటం బాధాకరం అందులో మన ఉద్యమమా పులి బిడ్డ పొన్నం ప్రభాకర్ గారు మొదటి నుండి ఘాటుగా బదులు ఇస్తుండటం గర్వకారణం ,ఈ దాడిలో బాగుగా మొన్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు , హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ మాట్లాడిన తీరును తెలంగాణ పుట్టుకను అవమానపర్చడం మరియు తెలంగాణ మీ అయ్యా జాగీరా అనడాన్ని కండిస్తు ,అవును మా అయ్య జగిరే తెలంగాణ అంటూ విద్యార్థులు, మరి తెలంగాణ ప్రజలు మాట్లాడడం , అందులో మన కరీంనగర్ ఉద్యమం పులి బిడ్డ పొన్నం ప్రభాకర్ ఎస్ తెలంగాణ మా అయ్యా జగిరే , తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల అయ్యా జగిరే అనడాన్ని స్వాగతిస్తూ ,ఒక్క తెలంగాణా పులి బిడ్డల మాట్లాడటాన్ని స్వాగతిస్తూ , పొన్నం ప్రభాకర్ ని అభినందిస్తూ తెలంగాణ నీ ఎవరైనా కించపరుస్తే తగదు అని చెప్తూ ఈరోజు యూనివర్సిటీ ప్రాంగణంలో పొన్నం ప్రభాకర్ గారికి పాలాభిషేకం చేయడం జరిగింది ...కరికె మహేష్ వరుణ్ శివాజీ,అశోక్,ప్రవీణ్ ,లక్ష్మణ్, శ్రీధర్, మహేశ్వరి, లక్ష్మీ, ప్రేమ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని కలిసిన పెద్ద లింగాపూర్ సర్పంచ్



**జనసైన్యం సిటి**
ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య మరియు పాలకవర్గ సభ్యులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సర్పంచ్ గన్నేరం వసంత మాట్లాడుతూ గ్రామంలో ఉన్న కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తామని కావలసిన నిధులు మంజూరు చేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు భాస్కర్ రెడ్డి , మాజీM P P రమణారెడ్డి , ఇల్లంతకుంట సర్పంచ్ రాజు ఉప సర్పంచ్ ఎలవేని రమేష్ వార్డు సభ్యులు విజయ ,రాణి, మరియ, లక్ష్మి, అనిల్ కుమార్, శ్రీనివాస్ ,రజినీకాంత్, మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తికుంటపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు.



**జనసైన్యం సిటి**
ఇల్లంతకుంట మండలంలోని పత్తికుంటపల్లి గ్రామంలో గ్రామదేవత పోచమ్మ తల్లి బోనాలు బుధవారం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి గ్రామ ప్రజలందరినీ చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జుట్టు శేఖర్,యువజన సంఘం నాయకులు , మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐడియా అదిరింది... ఇంటి ముందే ట్రాక్టర్ పై స్విమ్మింగ్ పూల్




కరీంనగర్ జిల్లాలో రైతు ఎండ నుంచి ఉపశమనం కోసం తన వ్యవసాయ ట్రాక్టర్ ను స్విమ్మింగ్ ఫుల్ గా మార్చి పిల్లలకు ఈత కొట్టడమే కాకుండా ఎండ నుంచి ఉపశమనం పొందినందుకు మంచి ఆలోచన చేసి పిల్లలను ఆనందపరిచాడు.

## పవన్ కళ్యాణ్ తెలంగాణ నీ అయ్య జాగిరి కాదు.



**జనసైన్యం సిటి**
కరీంనగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన యువకులు టిఆర్ఎస్ పార్టీ లో చేరినారు వారికి తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విద్వేషాలు లేవని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రెండు రాష్ట్రాల ప్రజలు కలిసి మెలిసి ఉన్నప్పటికీ ఆంధ్ర రాష్ట్రానికి రాజకీయ నాయకులు ఇక్కడ వారి మిత్రుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ నేతల సహకారంతో తెలంగాణ రాజకీయాలలో వేలు పెట్టాలని చూస్తే తెలంగాణ ప్రజలు సహించారని పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ లకు వచ్చి వెళితే ఇబ్బంది లేదు కానీ ఇక్కడ రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తూ తెలంగాణ మేధావులను, కించపరిచేటువంటి ప్రయత్నం ఇక్కడి అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా చేస్తే తెలంగాణ ప్రజలు సహించరు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల ఎన్నో సందర్భాలలో తన వ్యతిరేకతను చాటుకున్న పవన్ కళ్యాణ్ కు తెలంగాణలో చోటు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పదకొండు రోజులు అన్నం తినని పవన్ కళ్యాణ్ కు తెలంగాణ రాజకీయాలు ఏం అవసరం అని వారు అన్నారు. కోనసీమలో ఉన్న కొబ్బరి చెట్లు తెలంగాణ ప్రజల దిష్టితో ఎండిపోతున్నాయని ఇక్కడే ప్రజలను చులకన చేసి మాట్లాడిన పవన్ కళ్యాణ్ కు తెలంగాణ రాజకీయాలతో ఏం సంబంధం అని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. తెలంగాణకు ఎవరైనా రావచ్చు పోవచ్చు కానీ ఇక్కడి అస్తిత్వాన్ని ఇక్కడి ప్రజల్ని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించపరిచే విధంగా మాట్లాడితే కచ్చితంగా ఇక్కడి ప్రజలు వారికి తగిన విధంగా గుణపాఠం చెబుతారని వారు అన్నారు. కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రక్షణ సేన బలోపేతానికి కృషి చేస్తామని జిల్లాలో ఇప్పటికే తెలంగాణ రక్షణ సేన బలంగా ఉందని చాలామంది యువకులు, మహిళలు, వివిధ వర్గాలకు సంబంధించిన కుల సంఘాల నాయకులు, మేధావులు కవితక్క నాయకత్వంలో పని చేస్తామని ప్రజా సమస్యల మీద ఈ రాష్ట్రంలో ఏకైక నాయకురాలు కవితక్క కృషి చేస్తుందని ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా కవితక్క పోరాడుతుందని తెలంగాణలో ప్రజా సమస్యల పరిష్కారానికి తెలంగాణ రక్షణ సేన ఒక వేదికగా పనిచేస్తుందని కరీంనగర్ జిల్లాలో కవితమ్మ నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన ఒక బలమైన శక్తిగా మారుతుందని కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి నాగరాజు, ఏనుగు మల్లారెడ్డి, జిల్లా ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్, జిల్లా నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బాసనేని రాజేందర్, నగునూరి రమేష్ చారి, గాలిపల్లి రత్నాకర్ చారి, ఆసియా సుల్తానా, ఐలా ప్రసన్న, గుగులోతు దివ్య, పూజ, నూతి చరణ్, రాజ్ కుమార్, పూసల పవన్, కుమార్ గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ జనగామ నందు కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో ( ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ) లో భాగంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పొల్యూషన్ మరియు ‘ సే నో టూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ ‘ పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మరియు విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించడం జరిగింది. పోస్టర్ రిలీజ్ చేసి, సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది.
కళాశాల ప్రిన్సిపాల్ పావని కుమారి విద్యార్థులను మరియు అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి కాలంలో ప్లాస్టిక్ వినియోగం పెరిగిందని దానిని తగ్గించాలని మరియు పొల్యూషన్ పెరిగే కార్యక్రమాలను అరికట్టాలని వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధ్యాపకులకు సూచించారు వరల్డ్ 2026 ఎన్విరాన్ మెంట్ డే సందర్భంగా “ వన్ వర్త్, వన్ చాన్స్ : ఆక్ట్ నౌ “ అనే నినాదాన్ని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్

**జనసైన్యం సిటి**



మరియు మరిపెల్ల రవి ప్రసాద్ కళాశాల అధ్యాపకులు రజిత, రేఖ.ముక్తదీర్, గణేష్, సేవా, నాగేందర్, తిరుమలేష్, సాబియా బేగం, ఇంతియాజ్, ముక్తదీర్ శంకర్, కరుణాకర్,శ్రీనివాస్,ఇశ్రాత్ భాను ఆఫీస్ సిబ్బంది ప్రసన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్‌కు నూతన లీగల్ అడ్వైజర్‌గా అడ్వొకేట్ యు. సాయి జ్యోతి నియామకం



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్రంలోని దంత విద్యార్థుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు న్యాయపరమైన అవగాహన కల్పన లక్ష్యంగా పనిచేస్తున్న లితెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ (TDSA)లి తన నూతన లిఅడ్వొకేట్ & లీగల్ అడ్వైజర్‌గా అడ్వొకేట్ యు. సాయి జ్యోతిని నియమించినట్లు ప్రకటించింది.అడ్వొకేట్ యు. సాయి జ్యోతి న్యాయవాదిగా విశేష అనుభవం కలిగి ఉండటంతో పాటు Astute Business Advisors సంస్థ స్థాపకురాలిగా, LL.B మరియు CMA అర్హతలు కలిగిన నిపుణురాలిగా గుర్తింపు పొందారు. అదేవిధంగా నవ నిర్మాణ్ ఫౌండేషన్ వైస్ చైర్‌పర్సన్‌గా సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు.తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్‌కు లీగల్ అడ్వైజర్‌గా ఆమె నియామకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా డెంటల్ విద్యార్థులకు న్యాయపరమైన సలహాలు, విద్యా సంబంధిత సమస్యల పరిష్కారం, విద్యార్థుల హక్కుల పరిరక్షణ మరియు అవగాహన కార్యక్రమాలకు మరింత బలమైన మద్దతు లభించనుంది.ఈ సందర్భంగా TDSA అధ్యక్షుడు మాట్లాడుతూ, "అడ్వొకేట్ యు. సాయి జ్యోతి గారి అనుభవం, న్యాయపరమైన పరిజ్ఞానం మరియు నాయకత్వ లక్షణాలు మా సంస్థకు ఎంతో ఉపయోగపడతాయి. తెలంగాణలోని ప్రతి డెంటల్ విద్యార్థికి అవసరమైన న్యాయ సహాయం, మార్గదర్శకత్వం అందించే దిశగా ఈ నియామకం ఒక కీలక ముందడుగు. ఆమె నాయకత్వంలో విద్యార్థుల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు అందుతాయని మేము విశ్వసిస్తున్నాము" అని తెలిపారు.TDSA విజన్:డెంటల్ విద్యార్థుల విద్యా, వృత్తి మరియు న్యాయ హక్కులను పరిరక్షిస్తూ, విద్యార్థులకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం మరియు న్యాయ సహాయాన్ని అందించే రాష్ట్ర స్థాయి బలమైన వేదికగా తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్‌ను అభివృద్ధి చేయడం.అసోసియేషన్ సభ్యులు అడ్వొకేట్ యు. సాయి జ్యోతికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె సేవలు తెలంగాణ డెంటల్ విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కరాటే విద్యార్థులను అభినందించిన ఎస్ ఐ

**జనసైన్యం సిటి**



జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం. లో బుధవారం జాతీయ కరాటే పోటిలలో బ్లాక్ బెల్టు సాదించిన కరాటే విద్యార్థులు వి. హరిప్రిత్, ఏ. హృషికేష్ లను శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ సమక్షంలో విధ్యర్ధులను ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ అభినందించారు.అనతరం ఎస్.ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇలాంటీ కరాటే ఆత్మరక్షణ, యుద్ధ విద్యలు అందరూ విద్యార్థి దశ నుండే నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, ఫోటోగ్రాఫర్ ప్రదీప్, మధు, కరాటే మాస్టర్లు, నవీన్, విశ్వ తేజ, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ నుండి ఐఐటీ లోకి జగిత్యాల వాసి



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణ కేంద్రంలో గల స్థానిక ఆల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల యందు ఇంటర్మీడియట్ విద్యాను అభ్యాసించిన సాందరి కారి లహరి అనే విద్యార్థిని ఐఐటీలో ఎస్సీ విభాగం 362 ర్యాంకుతో ప్రీపరేటరీ క్రింద 2026 - 2027 విద్యా సంవత్సరం నందు ఏడాది పాటు ఏదైనా ఒక ఐఐటీలో శిక్షణ ఇచ్చి 2027 - 2028 విద్యా సంవత్సరం యందు బీటెక్ కళాశాల లలో ప్రవేశం కల్పిస్తారని ఆల్ఫోర్స్ కళాశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి రజని బుధవారం రోజు మధ్యాహ్నం వేళలో మీడియాతో మాట్లాడుతూ.. ఇట్టి శిక్షణ ద్వారా జేఈఈ మెయిన్స్ నందు అర్హత సాధించి ఐఐటీలు, ఇతర విద్యా సంస్థ లలో సీట్లు సాధిస్తారు అని వారు మీడియాతో పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐఐటీ, తెలంగాణ ఏప్ సెట్, ఇతర పోటీ పరీక్షలలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సాందరి కారి లహరితో పాటు ఆమె తల్లిదండ్రులు అయినా ఉమా సురేష్ - దంపతులకు శు భాకాంక్షలు తెలుపుతూ ఆల్ఫోర్స్ విద్యా సంస్థల నుండి తమ అభినందనలను తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, కళాశాల భోదన సిబ్బంది, కళాశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గం ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన, బాసర ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థులకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను,ఉపాధ్యాయులను కళావేదిక వద్ద శాలువా పూలమాలలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరి రామానుజం, ఉప సర్పంచ్ బర్మ మల్లయ్య,ఉపాధ్యాయులు కోదండపాణి, శంకర్ నాయకులు పెంట లింబద్రి, నాంపల్లి వెంకటాద్రి,కోత్తురి సుధాకర్,వార్డు సభ్యులు దోనికెన రాజేష్, సిలివేరి మహేష్,చిట్యాల రాజ్ కుమార్, గుండ భవ్యశ్రీ,పట్నం పోశ,పుప్పాల సరళ, గోడిసెల రమ్య, బెల్లల లౌక్య ఉపాధ్యాయులు,విధ్యర్డులు తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డు పైనే పార్కింగ్ ... పట్టించుకోని పోలీసులు

**జనసైన్యం సిటి**





కరీంనగర్ లోని నడిరోడ్డుపై పార్కింగ్ చేసిన పట్టించుకునే వారే కరువైపోయారు రోడ్డు పక్కన వాహనం ఆపుతునే ఫైన్ వేసే పోలీసులు దర్జాగా రోడ్డుపై రెండు కార్లు పార్కింగ్ చేసిన పట్టించుకోని పోలీసులు.

# నిజాలు మాట్లాడితే సస్పెండ్ చేస్తారా ?

**జనసైన్యం సిటి**



ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తీరుపై నాయకుడు బద్దం ఎల్లారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మండలంలో పార్టీని బలోపేతం చేయడం, కార్యకర్తలను కలుపుకొని వెళ్లడం మానేసి కేవలం పదవుల రాజకీయాలకే పరిమితమయ్యారని ఆరోపించారు.

మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న వ్యక్తికి గ్రామ స్థాయిలో పార్టీ పరిస్థితి కూడా తెలియదని విమర్శించారు. "అసలు నీకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు ఎవరో తెలుసా..? గ్రామాల్లో పార్టీ జెండా మోసే కార్యకర్తల పేర్లు అయినా తెలుసా..?" అంటూ ప్రశ్నించారు."మీ ముగ్గురు పార్టీలో ఉంటే సరిపోతుందా..? గ్రామాల్లో పార్టీ కోసం పగలు రాత్రి కష్టపడే కార్యకర్తలు మీకు కనిపించడం లేదా..? ఎన్నికల సమయంలో గుర్తొచ్చే కార్యకర్తలు, ఇప్పుడు ఎందుకు గుర్తుకు రావడం లేదు..?" అంటూ నిలదీశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించకపోవడం కాంగ్రెస్ నాయకత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. అధికారంలో ఉండి కూడా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించకపోవడం వల్ల ప్రతిపక్ష పార్టీల నాయకులే కాంగ్రెస్ పరిస్థితిని చూసి ఎద్దేవా చేస్తున్నారని పేర్కొన్నారు."పోరాటాలు మేము చేస్తాం... ప్రజల్లో మేము తిరుగుతాం... కేసులు మాపై పడతాయి... కానీ పదవులు మాత్రం మీరు అనుభవిస్తారా..?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు.గత సంవత్సరం తెలంగాణ అవతరణ దినోత్సవం గుర్తుకు వచ్చిన నాయకత్వానికి ఈసారి ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించిన ఎల్లారెడ్డి, ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే జయంతులు, వర్ధంతులు కూడా పట్టించుకోని నాయకత్వం పార్టీకి ఏం ఉపయోగమని విమర్శించారు.

అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుల జయంతులు, వర్ధంతులు నిర్వహించే ఆలోచన కూడా లేదని, ప్రస్తుతం మంత్రులుగా ఉన్న కాంగ్రెస్ నాయకుల జన్మదిన వేడుకలు నిర్వహించే చొరవ కూడా కనిపించడం లేదని అన్నారు."అసలు మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఉందా..? కార్యకర్తలు వచ్చి కూర్చొని మాట్లాడుకునే స్థలం అయినా ఏర్పాటు చేశారా..? కిరాయి కట్టాల్సి వస్తుందని పార్టీ కార్యాలయం కూడా తీసుకోలేదా..?" అంటూ ఎద్దేవా చేశారు.కార్యకర్తలతో సంబంధం లేకుండా, పార్టీ కార్యక్రమాలపై ఆసక్తి లేకుండా, కేవలం పదవుల చుట్టూ తిరిగే నాయకత్వం వల్లే కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో బలహీనపడుతోందని బద్దం ఎల్లారెడ్డి ఆరోపించారు. "కార్యకర్తలే పార్టీకి వెన్నెముక. వారిని గౌరవించని నాయకత్వానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారు" అని హెచ్చరించారు.

# నటన మానుకో నిజాయితీని ఏలుకో

స్వేచ్ఛగా పుట్టిన మనిషి
సంకెళ్లలో బిగించబడి
తమ జీవితాన్ని
గడుపుతున్నాడు
మనిషి గుర్తింపు కొరకు
ఆశ పడతాడు
సంపద కొరకు పోటీ
పడతాడు
అధికారం కోసం
ఆరాట పడతాడు
మోసం కుట్రలతో
ఇతరుల మెప్పుకోసం
నటిస్తున్నాడు
నయా వంచనకు
గురౌవుతున్నాడు
ఆత్మవంచనకు పాల్పడి
ఆందోళనకు గురైఅనారోగ్యం
అశాంతి అభద్రత
విష వలయంలో
చిక్కుకొని జీవితాన్ని
నరకప్రాయం
చేసుకుంటున్నాడు
మెప్పు కోసం నటించకు
నీవ్యక్తిత్వాన్ని తాకట్టు పెట్టకు
రంగుల నటనతో లోకాన్ని
మెప్పించవచ్చుకాని
నీ మనసును నీవు
ఎప్పటికీ మెప్పించలేవు
నిజాయితితో
అడుగులు వేయు
అప్పుడు లోకం
నిన్ను స్ఫూర్తిగా
స్వీకరిస్తుంది
నీలో ధైర్యం
మేల్కొంటుంది
నిజాయితీతోసాగే
జీవితం బాటలో
ముళ్ళున్న వెనుకకు తగ్గకు
వాస్తవానికి దగ్గరగా జీవించు
అదే నీకుగొప్ప ధైర్యం
నీ ఆత్మవిశ్వాసమే
నీఅసలైన సైన్యం
ఎవడో వేసే ఎంగిలి మెతుకు కోసం
ఎంతకాలం కుక్కలా తోక ఆడిస్తావు
నటన అనే రొంపిలోకూరుకుపోకు
నీ అస్థిత్వాన్ని కోల్పోకు
ఇతరుల చప్పట్లు
పొగడ్తలునీఆకలి తీర్చవు
నీ కృషి పట్టుదల నీ నమ్మకం
నిన్ను అభివృద్ధి పథంలో
నిలుపుతాయి
ఎదురు దెబ్బలుతిన్న
తలెత్తుక తిరుగు
రాజీపడని బతికే అసలైన
గెలుపుకు చిరునామా
రాజీపడి బతికే బతుకు
కంటే నిజాయితీగా చచ్చే
మరణమే మేలు
నిజాయితీయే ఉత్తమ ధర్మం
ఓ మనిషి నటన మానుకో
నిజాయితీని ఏలుకో



నేదునూరి కనకయ్య

## మజీద్ కమిటీ అధ్యక్షులు ఇజాజ్ హఠాన్మరణం



**జనసైన్యం సిటి**

హనుమకొండ వడ్డేపల్లి ఎన్జీవో కాలనీ మదీనా మస్జీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ ఇజాజ్ అహ్మద్ (72) గుండెపోటుతో మంగళవారం అకాల మరణం చెందారు. ఆయన గతంలో నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేసి రిటైర్ అయ్యారు. గత నాలుగు దశాబ్దాలుగా ఎన్జీవో కాలనీలో ఉంటూ మతసామరస్యం ప్రతిబింబించేలా అనేక ధార్మిక కార్యక్రమాలు చేపట్టారు. ఎన్జీవో కాలనీ మదీనా మస్జీద్ కమిటీ అధ్యక్షుడిగా గత మూడేళ్లుగా విశిష్ట సేవలందించారు. ఈ నేపథ్యంలో చిన్నారుల మొదలు పెద్దల వరకు ఆధ్యాత్మిక కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. పలు మసీదులు, ఖబరస్థాన్ల నిర్మాణాలకు, మతాలకతీతంగా పేద మహిళల వివాహాలకు, అనారోగ్య బాధితులకు, పేద విద్యార్థులకు, విరివిగా దానధర్మాలు చేశారు. మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు తన హయాంలో చేపట్టారు. మంగళవారం రాత్రి జరిగిన అంత్యక్రియల్లో ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అందరితో కలివిడిగా ఉంటూ యోగ క్షేమాలు కోరే ఇజాజ్ అహ్మద్ మృతి పట్ల మస్జీద్ కమిటీ బాధ్యులు అహ్మద్ హుస్సేన్, సయ్యద్ ఫారూక్, మస్తాఖ్ నేహాల్, షేక్ అఫ్జల్, సాజిద్, కాలనీవాసులు నోముల సురేష్, పబ్బ రవి , జి.రమేష్ , యూసుఫ్, రాకేష్ తదితరులు సంతాపం వెలిబుచ్చారు.

## బాసరలోనీ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినిని ఘనంగా సన్మానం



**జనసైన్యం సిటి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని అనంతగిరి గ్రామంలో లోనీ Z P H S పాఠశాలలో చదివి, SSC-2026 పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, IIIT బాసరలో సీటు సాధించిన సిరిసిల్ల పల్లవిని డాక్టర్. B. R.అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ గారి లాగా జ్ఞానం సంపాదించి, జీవితంలో ఉన్నత స్థానాన్ని చేరుకొని, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గాలిపెల్లి పర్శరాములు, జుట్టు పోచమల్లు, సుంకపాక శ్రీనివాస్, జుట్టు విజయ్ కుమార్, బట్టు మహేష్, కొలపూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# శారీరక మానసిక ఆరోగ్యానికి దివ్య ఔషధం యోగ



నేదునూరి కనకయ్య

హైటెక్ యుగంలో ఉరుకుల పరుగుల జీవితంలో నిరంతరం కాలంతో పోటీ పడుతున్న మానవుని జీవితంలో శరీరము మనసు తీవ్ర ఒత్తిడికి గురౌతుంది . ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించే దివ్యౌషధం యోగ . యోగాను ప్రపంచ దేశాలకు భారతదేశం పరిచయం చేసింది .క్రీస్తు పూర్వం పతంజలి మహర్షి యోగ ను అభివృద్ధి చేసి ప్రపంచానికి అందించాడు. భారతదేశం నుంచి ఉద్భవించిన జైన' బౌద్ధ ' హిందూ మతంలో యోగాకు ఒక ప్రత్యేక స్థానం కల్పించారు.20వ శతాబ్దం అనంతరం ఆరోగ్యపరిరక్షణలో యోగ ప్రముఖ పాత్ర పోషిస్తుంది.యోగ అభ్యసించే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ప్రపంచానికి భారత్ అందించిన అద్భుతాలలో యోగా ఒకటి. మనిషి శారీరక 'మానసిక ప్రశాంతతకు ఆరోగ్యానికి యోగ ఎంతగానో దోహదపడుతుంది.నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్నిదేశాలు యోగాను పాటిస్తున్నాయి. ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారతదేశానికి ఉంది కావున భారతదేశం ప్రపంచానికి గురువుగా గుర్తింపు పొందడం గమనార్హం.

యోగ మన ప్రాచీన సంస్కృతి వారసత్వం

యోగ అన్న పదం సంస్కృతంలోని యజ అనే పదము నుండి పుట్టింది. యజ అనగా దేనినైనా ఏకం చేయగలమని అర్థం. ఆసనం అంటే భంగిమ ఈరెంటిని యోగాసనాలు అంటారు. మనసు శరీరాన్ని ఏకం చేసి ఆద్యాత్మిక తాదాత్మ్యం అందించేది.శరీరం మనసు ఆత్మలో చేయడం మరియు జ్ఞానోదయమైన అవగాహన సాధించడం.

యోగ చరిత్ర యోగ వేదకాలం నుండే యోగ వుందని పురాణాలు చెబుతున్నాయి.

యోగకు 2000యేళ్ల చరిత్ర వుంది. మన దేశ సాంస్కృతిక ప్రాచీన వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది.కానీ ఆనాటి రోజుల్లో యోగ కొన్నివర్గాలకేపరిమితమైంది .ఋషులు ఆశ్రమాలలో వున్న శిష్యులకు మాత్రమే యోగ అభ్యసనఅధ్యయనప్రక్రియను పరిమితం చేశారు.నరేంద్ర మోడీ యోగ ప్రాధాన్యత

నరేంద్రమోడి గారు భారత ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత యోగాకు పెద్దపీట వేశారు.ప్రపంచ మానవాళి “అనారోగ్యం నుండి ఆరోగ్యం వైపు వెళ్లేందుకు యోగాయే ఉత్తమ మార్గమని” పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు 2014 సెప్టెంబర్ 27 న ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో యోగ ప్రాధాన్యం గురించి ప్రసంగించి ప్రపంచ దేశాలను యోగ ప్రాధాన్యతను గుర్తించే విధంగా చేసిన ప్రతిపాదనను డిసెంబర్ 11 2014 న ఐక్య రాజ్యసమితిఆమోదించింది.ప్రధాన మంత్రి చొరవతో ప్రతి యేటా జూన్ 21 న అంతర్జాతీయయోగదినోత్సవం నిర్వహించాలని యు'ఎన్ 'ఓ(U N O) నిర్ణయించింది.

అంతర్జాతీయ యోగా దినోత్సవ తీర్మానాన్ని 193 దేశాలు సమర్థించాయి .నాటి నుండి ప్రతి



ఏటా జూన్ 21న అంతర్జాతీయయోగాదినోత్సవం జరుపుకుంటారు.

2023 యోగ దినోత్సవం థీమ్

వసుదైక కుటుంభం కోసం యోగ అనే ఇతివృత్తంతో “ ఇది ఒకే భూమి ఒకే కుటుంభం మరియు ఒక భవిష్యత్తు కోసం యోగానికి మానవత్వాన్ని జోడించి యోగను మరింత మందికి చేరువ చేయాలన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్ష అభినందనీయం. యోగ తత్వం మానవత్వం అనే సద్భావన ప్రతి ఒక్కరిలో కలుగ చేయడం.జూన్ 21.న న్యూయార్క్ లోని ఐ'రా'స సమితి ప్రధాన కార్యాలయం నుండి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గారు అంతర్జాతీయ యోగ వేడుకలకు నాయకత్వం వహిస్తారు. మధ్య ప్రదేశ్ లోని జబల్ పూర్ నుండి మన దేశంలో అంతర్జాతీయ యోగ వేడుకలు భారత ఉప రాష్ట్రపతి జగదీష్ దన్కర్ అధ్యక్షత వహిస్తారు. కనీసం 25 కోట్ల మంది హాజరు అవుతారని అంచనా.

ఈరోజు జరిగే వేడుకల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా యోగ ప్రాచుర్యం పెరుగుతోంది. చాలా దేశాల్లో యోగ అభ్యసించే వారి సంఖ్య క్రమ క్రమంగా పెరగడం గమనార్హం. వివిధ వ్యాయామాల ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం పొందవచ్చు .యోగలో ఒక భాగమైన హఠయోగ నేర్చుకుంటే వందల యేళ్లు బతుకవచ్చును అని వైద్య 'ఆరోగ్య అధ్యయనాలు తెలుపుతున్నాయి. పహారిబాబా నుండి స్వామి వివేకానంద వరకు హఠయోగ నేర్చుకునేందుకు తీవ్రంగా కృషి చేశారు.

వసుదైక కుటుంభం కోసం యోగ అనే థీమ్ తో ఈసారి దేశంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహిస్తున్నారు.

కరోనా నియంత్రణ యోగ కరోనా కాలంలో యోగ సాధన అవసరం ప్రాదాన్యతనత పెరిగింది

శ్వాస కోశ ఇబ్బందులను అధిగమించడానికి యోగ ఉత్తమ సాధనం

కరోనా వైరస్ బారిన పడిన వారిలో తలెత్తే ప్రధాన అనారోగ్య సమస్య శ్వాస కోశ ఇబ్బందులు యోగ ద్వారా అధిగమించ వచ్చును.ఊపిరి తీసుకోవడంలో తలెత్తే ఇబ్బందులను యోగా చిట్కాలద్వారా అధిగమించ వచ్చు

ప్రాణాయామం మానసిక దృఢత్వం


ప్రాణాయామం ద్వారా మానసిక దృఢత్వాన్ని సాధించ వచ్చును.భారతీయ మూలాల్లో ప్రాణాయామ వ్యవస్థ వుంది దశాబ్దాల కిందటే ప్రాణాయామాన్ని ఆచరించిన చారిత్రిక ఆధారాలు ఉన్నాయి

మనో బలానికి యోగ మానవునికి అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సడలని మానసిక దృఢత్వాన్నియోగ అందిస్తుంది .స్వామి వివేకానంద సైతంఈవిషయాన్ని వెల్లడించారు. కరోనా వైరస్ వల్ల ఏర్పడిన సంక్షోభ సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత్ ధైర్యంగ నిలబడటం గమనార్హం.యోగ ను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి ప్రభుత్వం నూతన విద్యా విధానంలో కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల' కళాశాల స్థాయిలో యోగ ప్రాణాయామం పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి .యోగ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు రివార్డులు ఇచ్చి సత్కరించాలి

యోగ సాధన లో యువత సంపూర్ణ భాగస్వాములైతె ఆత్మహత్యలు డ్రగ్స్ మాదక ద్రవ్యాల బారిన పడకుండా మనోనిబ్బర వైఖరి పెరుగుతుంది.యోగలో ప్రజలు భాగస్వాములు అవుతే రాజ్యాంగంలో పేరుకొన్న అందరికీ ఆరోగ్యంఅన్న లక్ష్యం నెరవేరుతుంది.

కార్పొరేట్ వైద్య దోపిడి అడ్డుకోవచ్చు వైద్య' ఆరోగ్య రంగములో రాజ్యమేలుతున్న కార్పోరేట్ వైద్య ఆరోగ్య ఆర్థిక దోపిడీని అడ్డుకోవచ్చు.

పిల్లలు పెద్దలు యువకులు మహిళలు అన్ని వయసుల వారు యోగాసనాలు నిత్య జీవితములో ఒక భాగం చేసుకోవాలి.పౌర సమాజం యోగ వల్ల కలిగే విస్తృత ఆరోగ్య మానసిక ఆరోగ్యం ప్రయోజనాల పట్ల అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించాలి . రోగరహిత సమాజ స్థాపన లోయోగ క్రియాశీల పాత్ర పోషించాలి . యోగ ప్రతి వ్యక్తి జీవన శైలి కావాలి. యోగ చేద్దాం ఆరోగ్య భారత్ నిర్మాణానికి పాటుపడుదాం అని ప్రతి పౌరుడు ప్రతిజ్ఞ చెయ్యాలి.







సట్టు సాయికిరణ్ కి జన్మదిన శుభాకాంక్షలు



జక్కుల అవంతి కి జన్మదిన శుభాకాంక్షలు

## కరీంనగర్, భూపాలపల్లి జిల్లాల బిఎల్ఎ-1గా గులాం అహ్మద్ హుస్సేన్ నియామకం

జనసైన్యం సిటి




భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ నిర్వహణ కోసం ఏఐఎంఐఎం పార్టీ ద్వారా ప్రతినిధిగా, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాల బిఎల్ఎ-1గా కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను, మంగళవారం ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంఐఎం పార్టీ కార్యాలయం కరీంనగర్ దారుస్సలాంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ భూపాలపల్లి జిల్లాల ఎస్ ఐ ఆర్ బిఎల్ఎ -1గా, ఎంఐఎం పార్టీ ప్రతినిధిగా తనను నియమించినందుకు, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీకి, గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. ఇంత పెద్ద గురుతరమైన బాధ్యత తనపై ఉంచినందుకు తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఎంఐఎం పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని, కేవలం అసదుద్దీన్ ఓవైసీ గ్రూప్ మాత్రమే ఉంటుందన్నారు. పార్టీ హై కమాండ్ నిర్ణయమే, కమిటికీ, కార్యకర్తలకు శిరోధర్యమన్నారు. పార్టీలో జూనియర్లు, సీనియర్లు ఎవరు లేరని, నగర కమిటీనీ, కార్యకర్తలను కలుపుకొని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీని విస్తృత స్థాయిలో బలోపేతం చేసి, బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ నియమావళిని, క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఉపేక్షించబమన్నారు. తమ పార్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు మునిగిపోయే నావా అయినా టైటానిక్ పడవలో ప్రయాణం చేస్తున్నారని, వాళ్లు తీరు మార్చుకొని పార్టీ అభివృద్ధి కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. హై కమాండ్ ఆదేశాల పేరుతో కొందరు చేస్తున్న అబద్ధపు విష ప్రచారాన్ని ప్రజలు, పార్టీ క్యాడర్ నమ్మ వద్దన్నారు. ఏదైనా ఆదేశం హైదరాబాద్ హెడ్ క్వార్టర్ నుంచి కరీంనగర్ పార్టీ కార్యాలయానికి వస్తుందని ఏ కార్యక్రమం చేపట్టాలన్నా, ప్రతిఅంశానికి సంబంధించి కరీంనగర్ దారుస్సలామ్ లో ప్రెస్ మీట్ పెట్టి ప్రకటించిందే, ఫైనల్ అని చెప్పారు. ప్రజల చేతిలో తిరస్కారనికి గురై, ఓడిపోయిన కొందరు వ్యక్తులు, బుద్ధి మార్చుకోకుండా, కుట్రలు, కుతంత్రాలతో, హైకమాండ్ పేరుతో, పార్టీ పేరును వాడుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, వారి మాటలను ఎవరూ నమ్మవద్దన్నారు. ప్రజా జీవితంలో కార్పొరేటర్లుగా ఉన్నప్పుడు వీరు చేసిన తప్పులకు ప్రజలు వీళ్లను ఘోరంగా ఓడించారన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తులకు, పార్టీలో ఎటువంటి స్థానం ఉండదని, ప్రజల చేతిలో తిరస్కారానికి గురై, వాళ్లు చేసేదేమీ లేక పార్టీని నష్టపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఓడిపోయిన వ్యక్తులకు ఎంఐఎం పార్టీ ద్వారా గత 30 సంవత్సరాలుగా టికెట్లు ఇస్తే వాళ్లు కోట్లాది రూపాయలు సంపాదించుకొని పార్టీ కోసం నయా పైసా ఖర్చు చేయలేదని, ప్రజల కోసం కూడా వాళ్ళు ఏం చేయలేకపోయారని ఆరోపించారు. పార్టీలో కొత్తవారిని చేర్చుకొని పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నం చేస్తుంటే, ఓడిపోయిన వాళ్లంతా ఒక్కటై అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. గత రెండు రోజుల క్రితం చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమానికి ఎంఐఎం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాలు వారికి లేకుండానే ఈద్ మిలాప్ కార్యక్రమం చేశారని, వాళ్లు చేసిన ప్రోగ్రాంకు విలువలేదన్నారు. ఎంఐఎం అభ్యర్థులను, మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఓడించిన, బిఆర్ఎస్ పార్టీ నాయకులను వెంటబెట్టుకుని చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమం, ఎంఐఎం బ్యానర్ పై చేయడం సిగ్గుచేటన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎంఐఎం కార్యకర్తలు పకడ్బందీగా పాల్గొని ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఎస్ ఐ ఆర్ లో ప్రజలకు వచ్చిన సందేహాలను, ప్రభుత్వ ఎన్నికల సంఘం ప్రతినిధులతో కలిసి నివృత్తి చేసేందుకు ఎంఐఎం పార్టీ ప్రతినిధులు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని 390 బూతులలో సుమారు 1500 మంది బిఎల్ఎ-2లు సిద్ధంగా ఉన్నారని వివరించారు. గత ఏడు సంవత్సరాల నుండి కోట్లాది రూపాయల ఖర్చుతో, పార్టీ అభివృద్ధి కోసం పార్టీని ఉమ్మడి జిల్లాలో బలోపేతం కోసం కృషి చేశానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ను నిర్ణయాత్మక శక్తిగా మార్చడానికి ఫుల్ టైం పార్టీ కోసం పనిచేస్తున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, కోశాధికారి సయ్యద్ అడ్వకేట్ ఇబ్రహీం, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ ఎంఏ సలీం, ఫసియుద్దీన్ ఖాలీద్, తాజుద్దీన్, మాజీ కార్పొరేటర్లు అరిఫ్ అహ్మద్, లింగపల్లి శ్రీను, అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, అబ్దుల్లా ఖాన్, కంటెస్టెడ్ కార్పొరేటర్లు వాజిద్ అలీఖాన్, అబ్దుల్ గఫ్ఫార్, సురేశ్, మజారోద్దీన్, అక్బర్ అలీ, గాలి రాజు, మేరాజోద్దీన్, అసదుల్లా బేగ్, డివిజన్ల అధ్యక్షులు సాజిద్, అవేజ్, మీర్జా పాషా, సలీం, సల్మాన్, మస్తాన్ వలి, ముస్తఫా, ఖమర్, ఖదీర్, మిస్కిన్, ఖమరొద్దీన్ షబ్బీర్ తో డివిజన్ల కమిటీ ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు యువతే రాయబారులు

జనసైన్యం సిటి




కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ (TNGC) మరియు ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పర్యావరణ అవగాహన కార్యక్రమాలు, వివిధ పోటీలు ఘనంగా మరియు విజయవంతంగా ముగిశాయి. విద్యార్థినుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడం, ప్రకృతి పరిరక్షణ పట్ల బాధ్యతాయుత దృక్పథాన్ని అలవర్చడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది.తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (TSPCB), రామగుండం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, నీటి వనరుల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణలో యువత పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరితమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ మేకింగ్, వీధి నాటిక, గ్రీన్ ఫిల్మ్/రీల్ మేకింగ్, వాదవివాద పోటీ, క్విజ్, నినాదాల రచన, ఫోటోగ్రఫీ మరియు బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ పోటీలలో విద్యార్థినులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల పునర్వినియోగం, ప్లాస్టిక్ నియంత్రణ, హరితహారం, నీటి సంరక్షణ వంటి అంశాలను తమ ప్రదర్శనల ద్వారా సమర్థవంతంగా ఆవిష్కరించారు.



పోటీలలో విజేతలైన విద్యార్థినులకు ముఖ్య అతిథి బిక్షపతి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. విద్యార్థినుల సృజనాత్మకత, పర్యావరణ అంశాలపై అవగాహన మరియు సామాజిక బాధ్యతను కొనియాడారు.

కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం, బాధ్యతాయుత ఆలోచనలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండే పౌరులుగా ఎదగాలని విద్యార్థినులకు సూచించారు.కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (CoE) డా. శ్రీనివాస్ రెడ్డి , డా. విద్య , శ్రీమతి స్వరూప రాణి , శ్రీమతి రవళి , సుజాత , ఎకో క్లబ్ కన్వీనర్ డా. ఎన్. మనోజ్ కుమార్ పాల్గొని విద్యార్థినులను అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో యువత భాగస్వామ్యం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, ప్రకృతి వనరుల సంరక్షణపై విలువైన సూచనలు చేశారు.అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థినులు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వినూత్న ఆలోచనలు, సందేశాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.“పచ్చని పర్యావరణం - ప్రకాశవంతమైన భవిష్యత్తు” అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో పర్యావరణ చైతన్యాన్ని మరింత పెంపొందించింది. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులను కళాశాల యాజమాన్యం అభినందించింది.


30 Years OF EXCELLENCE
Siddartha GROUP OF SCHOOLS
INSPIRE. EMPOWER. ACHIEVE
IVY CBSE HIGH SCHOOL
Proud Moment!
TREMENDOUS RESULTS IN
POLYCET-2026
A LEGACY OF LEADERSHIP & EXCELLENCE
KARIMNAGAR DISTRICT
1st RANK
A Legacy of Leadership!
Best from Karimnagar, Pride of Siddartha Group of Schools
R. SRI ANSHITH
HT.No: 3111144
MARKS
119/120
STATE RANK
21st
KARIMNAGAR DISTRICT
1st RANK
Guidance. Motivation. Success.
Under the leadership of
Dasari Sripal Reddy
Chairman, Siddartha Group of schools
Heartfelt Congratulations!
Your Hard Work, Dedication and Determination have made us all extremely proud.
Keep Shining!
DREAM BIG. | WORK HARD. | ACHIEVE THE BEST.

# రన్నింగ్ కాలమ్

అంతకంతకు పెరుగుతున్న
ఆడవాళ్ళపై అత్యాచారాలు
అమ్మాయిలను కన్నవాళ్ళకు
కరువవుతున్న నిద్రాహారాలు

యత్ర నార్యస్తు పూజ్యంతే
విలువిచ్చే నాటి భారతదేశం
మహిళల రక్షణ విషయంలో
నేడొక ప్రమాదకర ప్రదేశం



-పెనుగొండ బసవేశ్వర్..

# సెలవు మంజూరులో నిబంధనలు పాటించాలి

**జనసైన్యం సిటి**

ఉద్యోగ, ఉపాధ్యాయులు సెలవు మంజూరు సందర్భంలో విధిగా జాగ్రత్తలు తీసుకోవాలి. నిబంధనలు పాటించాలి. ముఖ్యంగా, వేసవి సెలవుల్లో చాలా మంది టీచర్లు విదేశీ సందర్శనకు వెళ్తుంటారు. కొంత మంది టీచర్లు పాఠశాల చివరి పని దినమైన ఏప్రిల్ 23 నాడు విధులకు హాజరై ఆ తర్వాత వేసవి సెలవుల్లో విదేశాలకు వెళ్తారు. మరికొందరు ఏ ఫిబ్రవరి, మార్చి నెలలోనో విదేశాలకు వెళ్లి పాఠశాల పునఃప్రారంభమయ్యే జూన్ 12న పాఠశాలకు హాజరవుతారు. ఇంకొందరు ఏప్రిల్ 23 నాడు పాఠశాలకు హాజరై వేసవి సెలవుల్లో ఖూ వెళ్లి... వేసవి సెలవులు ముగియక ముందే ఇండియా వచ్చి జూన్ 12 నాడు యథావిధిగా స్కూలుకు అటెండవుతారు. ఈ నేపథ్యంలో విదేశాలకు వెళ్లే టీచర్లుకు లీవ్ మంజూరు చేసే అధికారులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

1.లీవ్ మంజూరు అవసరం లేని సందర్భం:

పాఠశాల చివరి పని దినమైన ఏప్రిల్ 23న పాఠశాలకు హాజరై, వెకేషన్ లో విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చి రీఓపెనింగ్ రోజు... జూన్ 12న స్కూలుకు వచ్చిన వారికి ఎలాంటి లీవ్ అవసరం లేదు. అయితే, వీరు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. తిరిగి వచ్చిన తర్వాత సంబంధిత అధికారికి రిపోర్ట్ చేయాలి. హెడ్‌క్వార్టర్స్ (H Q) వదిలి వెళ్లే అధికారులు సెలవు రోజుల్లో కలెక్టర్ అనుమతితో స్వస్థలాలకు వెళ్లినట్లే, ఇది కూడా పరిగణించబడుతుంది.

2.సెలవు అవసరమయ్యే సందర్భాలు:

వేసవి సెలవుల కంటే ముందే... ఫిబ్రవరి, మార్చి నెలల్లో విదేశాలకు వెళ్లినా, లేదా వేసవి సెలవులు ముగిసిన తర్వాత కూడా విదేశాల్లోనే ఉండిపోయినా నిబంధనల ప్రకారం లీవ్ మంజూరు చేయించుకోవాలి.

3.ఏ రకమైన లీవ్ మంజూరు చేయవచ్చు?

విదేశీ ప్రయాణాలకు సంబంధించి కమ్యూటేడ్ లీవ్ (Commuted Leave) మినహా మిగిలిన ఏ రకమైన లీవ్ అయినా మంజూరు చేయవచ్చు. అయితే దీనికి ఒక మినహాయింపు ఉంది. ఒకవేళ ఉద్యోగి/ఉపాధ్యాయుడు ఆరోగ్య కారణాల దృష్ట్యా, వైద్య చికిత్స (Health Treatment) కోసం విదేశాలకు వెళ్తుంటే మాత్రం కమ్యూటేడ్ లీవ్‌ను మంజూరు చేయవచ్చు.

4.మొత్తం పీరియడ్ 180 రోజుల లోపు అయితే..!

వేసవి కలుపుకొని విదేశాలకు వెళ్లే ఉద్యోగ, ఉపాధ్యాయులు మరియు అధికారులు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. వేసవి సెలవులను కూడా కలుపుకొని మొత్తం పీరియడ్ 180 రోజుల లోపు ఐన పక్షంలో వేసవి సెలవులను Prefix/Suffix చేసి మిగతా పీరియడ్ కి మాత్రమే ఎలిజబుల్ లీవ్ శాంక్షన్ చేయాలి.

5.Salary Claim :విదేశాలకు వెళ్లే టీచర్లకు ముందస్తు పర్మిషన్ మాత్రమే ఉంటుంది. ముందస్తు లీవ్ శాంక్షన్ చేయడం లేదు. కాబట్టి, విదేశాల నుంచి తిరిగి వచ్చాకే D D Oలు Salary Claim చేయాలి. ,



మానేటి ప్రతాపరెడ్డి

# తైక్వాండో విద్యార్థులకు కలర్ బెల్ట్ ల ప్రధానోత్సవం






**జనసైన్యం సిటి**

ఈ కార్యక్రమం ఓవెల్స్ స్కూల్ లో జరిగింది సుమారు 20 మంది బాలికలు 23 మంది బాలురు పాల్గొన్నారు వారు వారి యొక్క ప్రతిభను ఘనపరచి బెల్టులను కైవసం చేసుకున్నారు ఆత్మ రక్షణ విద్య ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి చాలా అవసరమని అలాగే తైక్వాండో అనేటువంటిది రిజర్వేషన్ కలిగినటువంటి గేమ్ అని ఓవెల్స్ స్కూల్ ప్రిన్సిపల్ తిరుపతి రెడ్డి తెలియపరిచారు ముఖ్య అతిథులుగా పరీక్ష ఎగ్జామినర్ గా తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జి.సంతోష్ , కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎస్.సంతోష్ మరియు పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్.సతీష్ కుమార్ కోచ్ లు కరుణాకర్, శ్రీనిధి, పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.అలాగే బ్లాక్ బెల్ట్ పరీక్ష లో అర్హత పొందినటువంటి పెద్ది పార్థు, ననుమాల విహన్ రావ్ ,దాసరి శ్రీకృతి ,ఎన్నం మాన్వి లకు కొరియన్ నుండి వచ్చినటువంటి తైక్వాండో బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్ లను కూడా ఇవ్వడం జరిగింది అని సూర్య తైక్వాండో కోచ్ పెండ్లి రాజేందర్ తెలియచేశారు.

# న్యూజీలాండ్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జనసైన్యం సిటి**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు న్యూజీలాండ్‌లోని ఆక్లాండ్ నగరంలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజీలాండ్ (TANZ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమం అంతటా "జై తెలంగాణ" నినాదాలు మార్మోగి, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించబడగా, వారి తల్లులకు మరియు తెలంగాణ ప్రజలకు సంఘీభావం, గౌరవం తెలియజేయబడింది.ఈ వేడుకల్లో ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, ప్రముఖ గాయని దాసరి మేఘన నాయుడు, యువ గాయకుడు సుస్వర తరంగ్ పాల్గొని తెలంగాణ ఉద్యమ గీతాలతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. వారి ప్రదర్శనలు ప్రవాస తెలుగు ప్రజలకు మరపురాని అనుభూతిని అందించాయి.ఈ కార్యక్రమానికి గూచ్ఛీ అధ్యక్షులు కొదూరి చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా, ఆక్లాండ్‌లోని భారత కాన్సుల్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ సేథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా న్యూజీలాండ్‌లోని తెలంగాణ సమాజానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విదేశాల్లో కూడా తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతున్న ప్రవాసుల కృషిని ప్రశంసించారు.ఈ సందర్భంగా గూచ్ఛీ అధ్యక్షులు కొదూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. అలాగే తెలంగాణ ఉద్యమ నాయకులు మరియు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రపంచవ్యాప్తంగా తెలుగు సమాజంలో ఐక్యత అవసరమని ఆయన అన్నారు.ఈ ఘనమైన కార్యక్రమానికి న్యూజీలాండ్ అంతటా నుండి 1,500 మందికి పైగా సభ్యులు, కుటుంబాలు హాజరై, ఇది దేశంలో జరిగిన అతిపెద్ద తెలంగాణ కమ్యూనిటీ సమావేశాలలో ఒకటిగా నిలిచింది. కార్యక్రమంలో మాజీ గూచ్ఛీ అధ్యక్షులు నరేంద్ర రెడ్డి మరియు ప్రముఖ కమ్యూనిటీ సభ్యులు రోహిత్ తమ్మినేని, దయానంద్ కాటకం, జగదీశ్వర్ రెడ్డి పట్లోల్ల, విజేత యాచమనేని, మధు ఎర్ర, వర్షా పట్లోల్ల, స్వాతి మేకల, కావ్య మషెట్టి, కిరణ్మయి పద్మ, విశ్వనాథ్ అవిటి, మొహమ్మద్ బిలాల్‌ఉద్దీన్, హరీష్ గోపాల్, మనోహర్ కన్నం, శ్రీనివాస్ పందిల్ల, రమేష్ రెడ్డి రామిండ్ల, శ్రీరామ్ విజయ్, శ్రీనివాస్ గాజుల, ప్రమోద్ ఇరుగు, అనిల్ మెరుగ, రమేష్ అడెపు, రవి కుమార్ వట్టం, మారుతి జెల్ల, మహేందర్ రెడ్డి ద్యావ, శ్రీనివాస్ కలకోట, మరియు మరెందరో తెలంగాణ కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు నేల ఆరోగ్యాన్ని పరిరక్షించాలి



**జనసైన్యం సిటి**

రైతులు నేల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ సుచనలు చేశారు.మండలంలోని అమ్మకపెట్ గ్రామం లో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమం బుధవారం వ్యవసాయ శాఖ అద్వర్యం నిర్వహించారు.ఈసందర్భంగా ఎఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడం, సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం , రైతులకు సమీకృత పోషక యాజమాన్యం,నానో యూరియా, నానో డీఏపీ వినియోగం, యూరియా బుకింగ్ యాప్, రైతు రిజిస్ట్రీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించాలని,పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల నేల సారం తగ్గడంతో పాటు పర్యావరణానికి నష్టం కలుగుతుందని, అటువంటి చర్యలకు రూ.5 వేల నుండి రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని ఎఓ రాజ్ కుమార్ అన్నారు.వరి సాగులో వినియోగదారుల ఆదరణ పొందిన సన్న రకాలైన బిపిటి-5204, తెలంగాణ సోనా, హెచ్ఎంటీ, జై శ్రీరామ్, కె ఎన్ ఎం-1638, జె యల్ -1798 రకాలను సాగు చేసి మెరుగైన ధరతో పాటు ప్రభుత్వం అందించే బోనస్ ను పొందవచ్చునని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశీరెడ్డి బస్కర్ రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 50 లక్షల తో మోతే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం



**జనసైన్యం సిటి**

చొప్పదండి నియోజకవర్గం లోని కోనేరుపల్లి నుండి కొక్కెరకుంట గ్రామం ( మోతె బ్రిడ్జి) వరకు 50 లక్షల రూపాయల సుడా నిధులతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి డి సి సి అధ్యక్షులు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సుడా ( రాఖణాూ) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్థానిక ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. సత్తు మల్లేష్ అనంతరం స్థానికంగా గల పలు గ్రామాల కుల సంఘాల భవనాలకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగింది.

## కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ కు ఉత్తరాఖండ్ సీఎం అభినందనలు



**జనసైన్యం సిటి**
ఉత్తరాఖండ్ రాష్ట్రం ఋషికేశ్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117వ సమావేశాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ను ఈ సందర్భంగా అభినందించి , శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ప్రప్రదంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇటీవల బిజెపి ఘన విజయం సాధించిన నేపథ్యంలో, మేయర్ గా అతి పిన్న వయసు కలిగిన కోలగని శ్రీనివాస్ నియామకం కావడం పట్ల సీఎం పుష్కర్ సింగ్ ధామి సంతోషం వ్యక్తం చేశారు. మేయర్ కోలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామికి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. అలాగే సమావేశాలకు అతిథులుగా హాజరైన ఉత్తరాఖండ్ రాష్ట్ర మంత్రులు సుబోధ్ ఉన్నియాల్, ప్రేమ్ చంద్ర అగర్వాల్ , మదన్ కౌశిక్ ,లోకసభ సభ్యులు (హరిద్వార్) త్రివేంద్ర సింగ్ రావత్ రాజ్యసభ సభ్యులు మహేంద్ర భట్, డా. ప్రేమ్ చంద్ర అగర్వాల్ (ఎమ్మెల్యే, ఋషికేశ్ నియోజకవర్గం)లను మేయర్ కోలగని శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## రాజుల కొత్తపల్లి - నెల్లికుదురు ప్రధాన రహదారిని వెంటనే మరమ్మతు చేయాలి



**జనసైన్యం సిటి**
నెల్లికుదురు మండలంలోని రాజుల కొత్తపల్లి - నెల్లికుదురు ప్రధాన రహదారిని యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేయాలని రాష్ట్ర యువ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.గత 2024 సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఈ రహదారి తీవ్రంగా దెబ్బతిని, పెద్ద పెద్ద గుంతలతో ప్రయాణానికి ప్రమాదకరంగా మారిందని ఆయన తెలిపారు. రోడ్డు దెబ్బతిని దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.ఈ రహదారి గుండా ప్రతిరోజూ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు రాకపోకలు సాగిస్తుండగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాబోయే వర్షాకాలంలో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని, వర్షపు నీటితో గుంతలు కనిపించక ప్రమాదాల ముప్పు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అమాయకుల ప్రాణాలు పోయే ప్రమాదం ఏర్పడకముందే జిల్లా కలెక్టర్, ఆర్‌డబి శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రహదారి మరమ్మతు పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని వరిపల్లి అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## కోపం కూడా మంచిదే !



కోపం
ఎంత మంచిదో కదా..
గురువు కోపం బుద్ధి బోధిస్తుంది
స్నేహితుల కోపం దారి చూపుతుంది
శత్రువు కోపం జాగ్రత్తను నేర్పుతుంది
అమ్మ కోపం కడుపు నింపుతుంది
నాన్న కోపం బతుకు బాట చూపుతుంది
పెద్దల కోపం మంచి చూపుతుంది
ఓటమి కోపం కసిని పెంచుతుంది !
కోపంతో జర జాగ్రత్త సుమా..
కోపంలో నోరు జారవద్దు
నిర్ణయం తీసుకోవద్దు
వస్తువుల్ని విరగొట్టవద్దు
చేయి, కాలు లేపవద్దు
దూకుడు పెంచవద్దు
ప్రతిచర్యకు పూనుకోవద్దు !
కోపం తెచ్చే అనర్థాలు ఎన్నో..
కోపం బిపీని పెంచేస్తుంది
ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది
దీర్ఘ దర్శనం లోపిస్తుంది
విజయాన్ని దూరం చేస్తుంది
నిర్ణాయక శక్తిని మింగేస్తుంది !
కోపం తెచ్చే తంటాలెన్నో కదా..
కోపం వృత్తిని నష్టపరుస్తుంది
నేరానికి పునాది అవుతుంది
సంబంధాల్ని దెబ్బతీస్తుంది
నిద్రను హరింపజేస్తుంది
నిరాశను పెంచుతుంది
ఆందోళనలను కలిగిస్తుంది !
కోపంలో చేయదగినవి..
కోపంలో అంకెలు లెక్కించడం
నినాదంగా నీరు తాగడం
దీర్ఘ శ్వాస తీసుకోవడం
కారణ విశ్లేషణ చేయడం
మౌనవ్రతం పాటించడం

మధుపాళీ

## కరీంనగర్- జగిత్యాల జాతీయ రహదారికి లైన్ క్లియర్..!

**జనసైన్యం సిటి**
కరీంనగర్ - జగిత్యాల జాతీయ రహదారికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద తీపి కబురు అందించింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం రోజున జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో జగిత్యాల - కరీంనగర్ జాతీయ రహదారిని (ఎన్ హెచ్-563) 4 వరుసలుగా (4-లైన్లు గా) విస్తరించేందుకు కేంద్ర క్యాబినెట్ అధికారికంగా ఆమోదం తెలిపింది. కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు కరీంనగర్ జగిత్యాల నేషనల్ హైవే నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ జగిత్యాల నేషనల్ హైవే నిర్మాణం చేపట్టడం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. బండి సంజయ్ కృషితోనే నేడు కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారి సాకారం అవుతుందన్నారు. ప్రధానంగా తెలంగాణలోని రెండు ప్రధాన రహదారుల విస్తరణకు (ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల మరియు జగిత్యాల-కరీంనగర్) కలిపి మొత్తం రూ.?7,597.16 కోట్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. ఇందులో కేవలం జగిత్యాల-కరీంనగర్ సెక్షన్ కోసమే రూ.?2,395 కోట్లు ఖర్చు చేయనున్నారని తెలిపారు. దాదాపు 58 కిలోమీటర్ల పొడవుతో జగిత్యాల - కరీంనగర్ సెక్షన్‌ను( బి ఓ టి) పద్ధతిలో విస్తరించనున్నారని తెలిపారు. ఇందులో భారీ ట్రాఫిక్ ఉండే జనాభా ప్రాంతాలను తప్పిస్తూ కొత్తగా 34.96 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్లు కూడా నిర్మించనున్నారని , . ఈ హైవేపై వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేస్తున్నారనీ తెలిపారు.. ముఖ్యంగా ఈ 4 లేన్ల రోడ్డు అందుబాటులోకి వస్తే జగిత్యాల - కరీంనగర్ మధ్య ప్రయాణ సమయం దాదాపు 45 నిమిషాల పాటు కలిసి వస్తుందని, ఈ హైవే విస్తరణ వల్ల జగిత్యాల, పోతారం, గంగాధర, కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు పూర్తిగాతొలిగిపోనున్నాయన్నారు.
ఈ ప్రాజెక్ట్ పీఎం గతి శక్తి కింద రూపుదిద్దుకోవడం వల్ల కరీంనగర్, జగిత్యాల జిల్లాల సామాజిక, ఆర్థికాభివృద్ధికి, ముఖ్యంగా స్థానిక వ్యాపారాలకు, రైతులకు తమ ఉత్పత్తులను రవాణా చేయడానికి ఎంతో మేలు చేకూరనుందన్నారు.



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడండి




రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు పలికారు.బుధవారంమానకొండూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలను పరిమితం చేయాలన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తాగు లేదన్నారు. పంచాయతీల అభివృద్ధి సర్పంచుల లక్ష్యం కావాలన్నారు. సర్పంచులు ఏ పార్టీ వారైనప్పటికీ అభివృద్ధి విషయంలో తన వద్దకు వస్తే తప్పకుండా తోడ్పాటునందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విస్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులపై ఆశలు పెట్టుకుంటారని, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సేవలందించాలని కోరారు.గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, క్లోరినేషన్, రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆయన కోరారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం ద్వారా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.సమావేశంలో మండల అభివృద్ధి అధికారి వీవీ వరలక్ష్మి, మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావుతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## విద్యారంభానికి అక్షరాభ్యసమే తొలి అడుగు

**జనసైన్యం సిటి**
పిల్లల విద్యారంభానికి అక్షరాభ్యసమే తొలి మెట్టు అని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.
బుధవారం తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలచేత అక్షరాలు దిద్దించి వారిని ఆశీర్వదించారు.
అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లల జీవితంలో అక్షరాభ్యసమే కీలకమన్నారు.ప్రతి చిన్నారి భవిష్యత్తుకు అక్షరాభ్యసమే బలమైన పునాది అని అన్నారు. చిన్నారులు చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగానే నూతన భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పిల్లలకు మెరుగైన వసతులు, సురక్షితమైన వాతావరణంలో విద్యా, పోషకాహార సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం.సరస్వతి, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



### 78 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 78మందికి సీఎంఆర్‌ఎఫ్ కింద మొత్తం రూ. 26.23 లక్షలు మంజూరు కాగా, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సాయం అందిస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందన్నారు. లబ్ధిదారులు అందుకున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,అసోద శ్రీనివాస్,పెరుక శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి,తిరుపతిరెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్, ఎలుక రాజు, నోముల అనిల్, గుంటి మల్లేశం,సుంకె నరేందర్, మాచర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.